ANDHRA BHOOMI
SECUNDERABAD, ANDHRA PRADESH
Grams: "BHOOMI"
Phone: Editorial—72127
Office—Three Lines—72126

Regd. H. 309

ఉదయం *

Largest Circulated Telugu Daily Published From The Capital

పెండ్లిండ్లకు
ప్రముఖ మిలుల
అందమైన
సూటింగులు
వస్త్రాలు
విక్రయము:
ఎస్. హెచ్. దయాల్స్
టిలక్‌రోడ్: దయాల్స్ ఎదుట హైదరాబాద్
(Khan & Sons)

ఆంధ్రభూమి

ఎడిటర్: గోరాశాస్త్రి

టెక్స్‌మో మోటార్లు అండ్ పంపులు
ఒకసంవత్సరముగ్యారంటీ * ఫోన్:72247-గ్రామ్స్:TEXMOTOR
నకిలీలకు మోసపోకండి
టెక్స్‌మో ఇండస్ట్రీస్ 43-బి, హుస్సేనీ బిల్డింగ్, హైదరాబాద్-3

సంపుటి 12 : సంచిక 108 * సికిందరాబాద్ 19—1—1972 బుధవారం * 6 పేజీలు : 16 పైసలు
(Inclusive of Excise Duty)

'పూర్ణ ఆర్థిక స్వరాజ్య' సాధనకు కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళికలో వాగ్దానం

రాష్ట్రాలలోకూడా సుస్థిరమైన ప్రభుత్వాల ఏర్పాటుకు హామీ

ఎన్నికల ప్రణాళికకు పి.సి.సి. అనుబంధం చేర్చే సూచన

(ఆంధ్రభూమి ప్రత్యేక ప్రతినిధి)
న్యూఢిల్లీ, జనవరి 18

రానున్న ఎన్నికల నిమిత్తం పార్టీకి దిశానిర్దేశం రూపొందించిన ఎన్నికల ప్రణాళికకు అనుబంధంగా అధనపు మానిఫెస్టోను ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అడ్హాక్ కమిటి సిద్ధం చేస్తుంది. అధిష్ఠాన వర్గం ఆమోదానికి దానిని సమర్పిస్తారు.

వివిధ రాష్ట్రాలకమిటీ తమ ప్రాంతీయ సమస్యలకు ప్రాధాన్యనిస్తూ అనుబంధ మానిఫెస్టోలను రూపొందించగలవని పార్టీ అధ్యక్షుడు శ్రీ చంద్రశేఖర్ యాదవ్ నేడు తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటి రూపొందించిన అభ్యర్థుల జాబితాను ఎదోన్నల్సుల్తాన్ అధ్యక్షతన జరిగిన సమావేశం ఆమోదించింది. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటి ఉపాధ్యక్షుడు ప్రాంతీయ కాంగ్రెస్ కమిటికి అధ్యక్షుడుగా వ్యవహరించే నందా ఎదాయం స్థానం పడుతుంది. తెలంగాణా ప్రాంతీయ సమితి అధికారాన్ని విస్తరించే విషయం గురించి కూడా మానిఫెస్టోలో పేర్కొంటారని తెలుస్తున్నది.

తెలంగాణా సమస్య పరిష్కారానికి ప్రధాని సూచించిన సూత్రాలకు లోబడి వివిధ పథకాలకు ప్రణాళికా సంఘం ఆమోదాన్ని, ప్రాంతీయ సంఘం పొందే ఏర్పాటు జరగాలనే సూచన ఉన్నది.

ముఖ్యమంత్రికి ప్రాంతీయ సమానికి మధ్య పథకాల ప్రాధాన్యం విషయంలో విభేదాలు ఆస్కారం లేకుండా చేయడానికి ఈ పద్ధతి ఉపకరిస్తుంది.

రాష్ట్రంలో పలు నెదుర్కొంటున్న ఆర్థిక సామాజిక సమస్యలను రూపొందించిన సంఘంలో శ్రీ సి. సుబ్రహ్మణ్యం, శ్రీ మోహనకుమారమంగళం, శ్రీ సిద్ధార్థశంకర్ రే, శ్రీ సూరజ్‌భాన్, శ్రీ వసంతదాదా పాటిల్, శ్రీ శంకరదయాళ్ శర్మ.

రాష్ట్రాలలో సమర్థవంతమైన, పటిష్టమైన ప్రభుత్వాల ఏర్పాటుకు సహకరించి సమృద్ధి పతిపదిగా ఆర్థిక వ్యవస్థ పునర్నిర్మాణానికి దారితీసే ఆర్థిక సామాజిక కార్యక్రమాలకు అవసరమైనంత కాంగ్రెస్ వాగ్దానం చేసింది.

పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా విడుదల చేసిన పార్టీ ఎన్నికల ప్రణాళికలో కాంగ్రెస్, ప్రజాస్వామిక పద్ధతుల ద్వారా సామాజిక విప్లవం తీసుకురాగలదనికూడా వాగ్దానం చేసారు. కాంగ్రెస్‌పార్టీ ఒక్కటే దేశంలో మార్పులు తీసుకురాగలదని పేర్కొన్నారు.

దారిద్ర్యం పోగొట్టి, పెత్తందారుతనాన్ని అన్యాయం అంతం కావాలి—ఇది పార్టీ లక్ష్యమని పునరుద్ఘాటించారు.

ఒక దశాబ్దాల తరువాత కార్యక్రమాన్ని కూడా అధికారం కాంగ్రెస్ ప్రకటించినది. అవిటి వారి బిచ్చగాండ్లను కష్టాలు తొలగించడం ఇటీవలి పోరాటంలో పాల్గొంటున్నవారి కుటుంబాలకు సహాయం చేయడం సరిహద్దు ప్రాంతాలలోని ప్రజలు మామూలు

(మిగతా 4వ పేజీలో)

పట్టణ ఆస్తులపై పరిమితి, సమర్థవంతంగా భూసంస్కరణల అమలు చేస్తామని ప్రకటన

న్యూఢిల్లీ జనవరి 18 (యు.ఎన్ ఐ)

కేంద్రంలో ఏర్పడిన సుస్థిర ప్రభుత్వంతో కలిసి పనిచేసేటట్టు రాష్ట్రాలలో కూడా సుస్థిర మంత్రివర్గాలను ఏర్పాటుచేసి దారిద్ర్యానికి వ్యతిరేకంగా పోరాటం సాగించడానికి పూర్ణ ఆర్థిక స్వరాజ్యం సాధించడానికీ కాంగ్రెస్ నేడు వాగ్దానం చేసింది.

పదహారు పేజీలు ఉన్న ఎన్నికల పథకాలలో ఈ హామీ ఇచ్చింది.

పది సూత్రాలతో కూడిన ఒక కార్యక్రమాన్ని కూడా ప్రణాళికలో పేర్కొన్నారు.

ఆర్థిక అసమానతలను తొలగించడానికి, 1976 నాటికి వదలకొండు సత్ప్రవర్తాలలోపు పిల్లలందరికీ, 1980 నాటికి వర్ణాలుగు సంవత్సరాలలోపు పిల్లందరికీ విద్యా సౌకర్యం కల్పించాలని ప్రణాళికలో పేర్కొన్నారు.

భూసంస్కరణలను అమలు జరపవలసిన పట్టణ ఆస్తులపై గరిష్ఠ పరిమితులు విధించడానికి తెస్తామనీ పార్టీ ప్రతిజ్ఞ తీసుకున్నది.

వివిధ రంగాలలో స్వయం సమృద్ధిని సాధించడానికి కాంగ్రెస్ దీక్ష వహించింది. సమూలంగా బదిలీ సంబంధాలు సర్వసమైన నిర్మిత ధరలు, ముఖ్యమైన వస్తువులు అక్రమచేట్టు చేయడానికి పార్టీ వాగ్దానం చేసింది.

లోకసభ అర్థాంతర ఎన్నికల సమయంలో ప్రకటించిన ఎన్నికల ప్రణాళికలో వాగ్దానాలను పార్టీ పునరుద్ఘాటించింది.

ఇటీవలి యుద్ధంలో అంగవైకల్యం పొందిన సైనికులకు, మరణించినవారి కుటుంబాలకు సంపూర్ణ సహాయం చేయడానికి పార్టీ హామీ ఇచ్చింది.

ఎన్నికల ప్రణాళిక మసాయిదాను రూపొందించిన సంఘంలో శ్రీ సి. సుబ్రహ్మణ్యం, శ్రీ మోహనకుమారమంగళం, శ్రీ సిద్ధార్థశంకర్ రే, శ్రీ సూరజ్‌భాన్, శ్రీ వసంతదాదా పాటిల్, శ్రీ శంకరదయాళ్ శర్మ.

రాష్ట్రాలలో సమర్థవంతమైన, పటిష్టమైన ప్రభుత్వాల ఏర్పాటుకు సహకరించి సమృద్ధి పతిపదిగా ఆర్థిక వ్యవస్థ పునర్నిర్మాణానికి దారితీసే ఆర్థిక సామాజిక కార్యక్రమాలకు అవసరమైనంత కాంగ్రెస్ వాగ్దానం చేసింది.

వచ్చే అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా విడుదల చేసిన పార్టీ ఎన్నికల ప్రణాళికలో కాంగ్రెస్, ప్రజాస్వామిక పద్ధతుల ద్వారా సామాజిక విప్లవం తీసుకురాగలదనికూడా వాగ్దానం చేసారు. కాంగ్రెస్‌పార్టీ ఒక్కటే దేశంలో మార్పులు తీసుకురాగలదని పేర్కొన్నారు.

దారిద్ర్యం పోగొట్టి, పెత్తందారుతనాన్ని అన్యాయం అంతం కావాలి—ఇది పార్టీ లక్ష్యమని పునరుద్ఘాటించారు.

ఒక దశాబ్దాల తరువాత కార్యక్రమాన్ని కూడా అధికారం కాంగ్రెస్ ప్రకటించినది. అవిటి వారి బిచ్చగాండ్లను కష్టాలు తొలగించడం ఇటీవలి పోరాటంలో పాల్గొంటున్నవారి కుటుంబాలకు సహాయం చేయడం సరిహద్దు ప్రాంతాలలోని ప్రజలు మామూలు

(మిగతా 4వ పేజీలో)

హైదరాబాదులోని జూబిలీహాల్‌లో గత 17వ తేదీన ప్రత్తి పంట అభివృద్ధిపై జరిగిన గోష్ఠి సందర్భంగా ఆర్థిక మంత్రి శ్రీ అనగాని భగవంతరావు అధ్యక్ష ఉపన్యాసం కావించిన దృశ్యం. వేదికపై వ్యవసాయశాఖ కార్యదర్శి శ్రీ ఎమ్. ఆర్. హెచ్, వ్యవసాయశాఖ మంత్రి శ్రీ కాసాని వెంకటరత్నం, కేంద్ర ఆహారశాఖ జాయింట్ కమిషనర్ శ్రీ ఎస్. ఎస్. మైని, వ్యవసాయ విశ్వవిద్యాలయ పరిశోధనా విభాగం డైరెక్టర్ డాక్టర్ టి. వి. రెడ్డి, ప్రత్తి అభివృద్ధి సంస్థ డిప్యూటి డైరెక్టర్ శ్రీ పాపతే కూడా ఉన్నారు.

అభ్యర్థుల ఎంపిక విధానంపై ప్రాంతీయ కాంగ్రెస్ పరిశీలన

నేడు జాబితాను సిద్ధంచేసే అవకాశం

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, జనవరి 18

రానున్న విధానసభ ఎన్నికలలో పోటి చేయడానికి పార్టీ అభ్యర్థులను ఎంపిక చేయడానికి తెలంగాణా ప్రాంతీయ కాంగ్రెస్ కమిటి గండు రోజుల సమావేశం నేడు హైదరాబాదులో అభ్యర్థులను ఎంపికచేయడానికిపాటించవలసిన సూత్రాలను ప్రాంతీయ కాంగ్రెస్ కమిటి నేడు చర్చించనుంది.

అభ్యర్థులను ఎంపిక చేయడానికై పాటించవలసిన వన్నెండు సూత్రాలను ప్రాంతీయకమిటి పరిశీలనకు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటి సూచించనుంది.

తెలంగాణా ప్రాంతంనుండి ఆంధ్రప్రదేశ్ విధానసభకు 101 సీటులకు పోటీచేయవలసిన కాంగ్రెస్ అభ్యర్థులను ఎంపికచేసి ఆ జాబితాను ప్రాంతీయ కాంగ్రెస్ కమిటి ఏ.ఐ.సి.సి.కి నేరుగా పంపుతుందా లేదా ఎ.ఐ.సి.సి.కి అందచేయవలసి ఉన్నది.

ప్రాంతీయ కాంగ్రెస్ కమిటి సమావేశానికి ఎ.ఐ.సి.సి. పరిశీలకులుగా హాజరవుతున్న శ్రీ గజేంద్ర పలనీవేలతో మాట్లాడుతూ అభ్యర్థుల ఎంపికలో అన్నిటికన్నా ప్రధానంగా గమనించవలసిన అంశం "గెలవే అవకాశాలు" అని అతరాత అభ్యర్థి ఇతర యోగ్యతలను పరిశీలించుతాయి అన్నారు.

కాంగ్రెస్ లక్ష్యాలు కార్యక్రమాలపై విశ్వాసంకలిగి అమలుపరచగల యువకులు అధికభాగం ఉండవలె పార్టీ టికెట్లను ఇస్తారని, వెనుకబడిన తరగతులు, అల్పసంఖ్యాకులు, మేధావులు, శ్రామిక వర్గం, బలహీనవర్గాలు, మహిళలకు ప్రాధాన్యం ఇస్తారని అయన తెలిపారు.

తెలంగాణా ప్రాంతీయ కాంగ్రెస్ కమిటి రేపు ఉదయం తొమ్మిది గంటలకు సమావేశమైనప్పుడు ఎంపికచేయవలసిన అభ్యర్థుల విషయమై అల్లాకాంగ్రెస్ కమిటిల అధ్యక్షుల పార్లమెంటు సభ్యుల అభిప్రాయాలను వినగలదు. తర్వాత తమ జాబితాను సిద్ధంచేయగలదు.

ప్రతిపక్ష ఎన్నికల కమిటి ఈ నెల 20 21 తేదీలలో సమావేశమవుతుంది.

వచ్చే ఎన్నికలలో పోటి చేయదలచిన ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటి కార్యవర్గం సభ్యుల విషయమై ఎట్టి నిర్ణయాన్ని తీసుకోవాలో ప్రాంతీయ కాంగ్రెస్‌కమిటి చర్చించగలదు ఒకవేళ వారిని ఎంపిక చేయవలసి వస్తే పార్టీలోని తమ పదవులకు వారు రాజీనామా చేయవలసి ఉంటుందో లేదో నిర్ణయించాల్సి ఉన్నది.

ప్రస్తుత కాంగ్రెస్ శాసన సభ్యులలో మూడింట ఒకవంతుమంది రిజైన్ చేయించడం అనే ప్రధాన నియమాన్ని ఎలా పరిరక్షించాలి ఎవరెవరికి పరిరక్షించ లేయాలనేది ఉత్కంఠమైన అంశం అత్యధిక పోటీ చవలసిన అంశం మహిళలు, అల్పసంఖ్యాకులు, వెనుకబడిన తరగతులు, యువకులు, కార్మికులు, మేధావులకు అభ్యర్థుల ఎంపికలో తగు ప్రాతినిధ్యాన్ని కల్పించాలి.

అభ్యర్థుల ఎంపికలో పరిశీలించవలసిన మిగతా అంశాలు 1967 ఎన్నికలలో

(మిగతా 4వ పేజీలో)

వచ్చే ఏడాది నుండి వరంగల్‌లో సాంకేతిక విశ్వవిద్యాలయం

మంత్రి మదన్ మోహన్ ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, జనవరి 18

సాంకేతిక విద్యాబోధనకై ప్రత్యేకంగా విశ్వవిద్యాలయాన్ని వచ్చే సంవత్సరం నెలకొల్పుతారు.

ఈ యూనివర్సిటి నెలకొల్పడానికి సంబంధించిన నివేదికను స్పెషల్ ఆఫీసర్ సిద్ధం చేసారనీ పాలింగ్ కమిషన్ ఈ పథకాన్ని ఆమోదించిందనీ, కేంద్ర పరిశ్రమల యూనివర్సిటి గ్రాంట్స్ కమిషన్ ఆమోదం అంకురాపొందవలసిన్నదనీ సాంకేతిక విద్యాశాఖమంత్రి శ్రీ మదన్ నేడు పత్రికా విలేకరులతో వెల్లడించారు.

ప్రస్తుతం రాష్ట్రంలోఉన్న నిపుణుడి కంప్యూటింగ్ కాలేజీలను స్వతంత్రవాణిజ్యాధికారాలను నందిస్తూ ఈ సంస్థలో విద్యాబోధనకు సంబంధించి ప్రమాణాల సాధనకు కృషిచేస్తూ వందలాది మంది పరిశోధక బాలబాలికలు నేడు అమెరికా రష్యా, స్విట్జర్లాండ్ రాయబార కార్యాలయాల వద్దకు ఉరిగింపుగా వెళ్లారు.

ఈ ఉరిగింపులోని మహిళలు అమెరికా రాయబార కార్యాలయం ఎదుట ప్రదర్శన సాగిస్తున్నప్పుడు "మమ్మల్ని బతకనీయండి మేము జీవించలేము" అని నినాదాలు చేసారు.

రష్యా స్విట్జర్లాండ్, రాయబార కార్యాలయాల ఎదుట అంతర్జాతీయ రెడ్ క్రాస్ స్థానిక శాఖ కార్యాలయం ఎదుట కూడా ఇదేవిధమైన ప్రదర్శన చేసారు.

అమెరికా రాయబార కార్యాలయం రాజకీయ సంబంధాల విభాగపు గ్రావిమ్ ఈ ప్రదర్శకుల నుద్దేశించి ప్రసంగిస్తూ యుద్ధ ఖైదీల విడుదలకై పాకిస్తాన్ మీద లభించిన మార్గంతో తక్కువ ప్రయత్నంతో దొరకుతుందని అన్నారు.

భారతదేశంలో యుద్ధఖైదీలను మంచిగా చూడడం లేదనడానికి రుజువేమీలేదని అయన పరిశీలించారు.

స్విట్జర్లాండ్ రాయబారి జాక్వెస్ మాతిత తన కార్యాలయంవద్ద ఈ పరిస్థితులను దృష్టిలోఉంచి వచ్చినగిన్నూ, యుద్ధ ఖైదీలను మంచిగా చూడాలని భారత పాకిస్తాన్ దేశాలను తమ ప్రతిత్వం కోరినదని చెప్పారు

బంగ్లాదేశ్‌కు గుర్తింపులో రష్యా జాప్యం

మాస్కో, జనవరి 18 (పి టి ఐ)

బంగ్లాదేశ్‌ను త్వరలో గుర్తించాలనే సోవియట్ నిర్ణయం దృఢంగానే ఉన్నప్పటికీ, పాకిస్తానీలోని పరిస్థితి పరిణామాల దృష్ట్యా తమ నిర్ణయం అమలులో రష్యా కొంత జాగ్రత్త వహిస్తున్నట్టు కనిపిస్తున్నది.

బంగాదేశ్‌ను గుర్తిస్తున్నట్టుగా తూర్పు జర్మనీ, బల్గేరియా, పోలండ్, మంగోలియా వెంటవెంటనే ప్రకటించడం లోపిస్కూడా గుర్తించబోతున్నదనే అభిప్రాయాలు వెల్లడైనవి.

గుర్తించిన దేశాలపట్ల భుట్టో ప్రదర్శించిన వైఖరిని పునస్కరించుకొని కాకపోయినా, భారత ఉపఖండం వాస్తవ పరిస్థితులను పాకిస్తాన్ అంగీకరించడానికి అవసరమైన స్థితిని కల్పించేట్టు చేయడం రష్యా ఉద్దేశంగా అభిజ్ఞ వర్గాలవారు పేర్కొంటున్నారు.

వైద్య సహాయంలేక జగయ్యపేటఆసుపత్రిలో తల్లి, పిల్ల మరణం

విజయవాడ, జనవరి 18 (పి.టి.ఐ)

ఇక్కడకు 50 వెస్ట్రలోగం అగ్గయ్యపేట ఆసుపత్రిలో ప్రసవానికి ఒక హరిజన మహిళ పురుడు తీరని పనికి ఎదురు మరణించినట్టు అధికారికంగా తెలియవచ్చినది.

కొద్ది రోజుల క్రితమే ప్రసవించిన హరిజన మహిళ, తన పనిపాపలో ఆసుపత్రిలో ఆడ్మిషన్ కోసం వచ్చినదని, ఆసుపత్రిలో అమెను చేర్చుకోవడానికి డాక్టర్ నిరాకరించారని తెలుస్తున్నది.

ఆమె ఆసుపత్రి వరండాలోనే రెండు రోజులుగా ఉన్నది. వైద్యసహాయం లేక ఆ పసిపాప నిన్న కన్నుమూసిందని చూసినవారు చెబుతున్నారు. హరిజన మహిళ ఆసుపత్రి గేటువద్ద నేటి తెలవారుజామున మరణించి పడి ఉన్నది.

డాక్టర్ గైర్హాజరయ్యారు. స్థానిక పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు

పశ్చిమ పాకిస్తాన్ విచ్ఛిత్తికి ఇండియా యత్నించినదనే ఆరోపణ ఆధారరహితం

సి.ఐ.ఎ. రహస్య పత్రాలలో దాఖలా లేదని ఆండర్సన్ వెల్లడి

న్యూయార్క్, జనవరి 18 (పి టి ఐ)

పశ్చిమపాకిస్తాన్ విభజనకు భారతదేశం పథకము వేసిందన్న అమెరికా ఉన్నతాధికారవర్గాల ఆరోపణలకు సి.ఐ.ఎ సంస్థవద్ద ఎటువంటి నిర్దిష్టమైన ఆధారాలు లభించలేదని పత్రికా రచయిత జాక్ ఆండర్సన్ నేడిక్కడ వెల్లడించారు

"టాప్ సీక్రెట్ అంబ్రా" అనే పేరుతో సి.ఐ.ఏ ప్రతిరోజు పంపే వార్తలలో ఇటువంటి ఆధారాలేవీ లభించలేదని అయిన తెలియజేసారు.

వై పేరుతో వచ్చే సమాచారం అతి రహస్యంగా ఉంచుతారు.

పశ్చిమపాకిస్తాన్ సైన్యం ముఖ్యభాగాన్ని నిర్మూలించడమే భారత దేశపు ఉద్దేశమని ఇచ్చితంగా ఇజ్జవుపరచే సమాచారం అమెరికా ప్రభుత్వానికి అందినట్లుగా తనకు అధికార వర్గాలద్వారా విశ్వసనీయంగా తెలిసినట్టు జోసెఫ్ అల్సాప్ అనే పత్రికా రచయిత ప్రకటించిన కథనానికి జవాబుగా జాక్ ఆండర్సన్ ఈ సమాచారం వెల్లడించారు

భారత పాక్ సంఘర్షణకాలంలో వైట్ హౌస్‌కు ఇచ్చిన (గూఢచార శాఖ నుండి అందినరోజు వారి రిపోర్టులు అన్నీ, ఆ అభిప్రాయాన్నే కలిగించినట్లు కూడా ఆండర్సన్ పేర్కొన్నారు

ఆండర్సన్ ఇలా సమాధానమిచ్చారు. తనకైతాను సి.ఐ.ఎ. రిపోర్టులు చదవలేదని ఆస్టాప్ తప్పనే తెప్పారు తనకు సమాచారం తెలిపిన అధికారులు కొంతవరకే నిజం చెబుతున్నారని అయన గ్రహించేందుకు ఆస్కారం లేదు

ఎలాగు పాకిస్తాన్‌ను అణచివేయడానికి ఇండియా యత్నించే అవకాశం గురించి సి.ఐ.ఎ రిపోర్టులు పేర్కొన్నా త్వరలోనే యుద్ధ విరమణకు భారత దేశం అంగీకరించవచ్చుననికూడా అ నివేదికలు సూచించాయి

తూర్పు బంగాలను ఆక్రమించుకోవాలనే కాక ఇండియకు లేదనీ అమెరికా రాయబారి రిటేంగ్‌కు భారత ప్రతినిధి ఇచ్చిన

(మిగతా 4వ పేజీలో)

విధానసభ 12 స్థానాలకు పోటీ చేయడానికి ముస్లింలీగ్ సంకల్పం

హైదరాబాద్ జనవరి 18 (యు.ఎన్ ఐ)

భారత ముస్లింలీగ్ ఆంధ్రప్రదేశ్ శాఖ రానున్న ఎన్నికలలో రాష్ట్ర విధాన సభ 12 స్థానాలకు పోటీ చేయనున్నది.

ముస్లింలీగ్ రాష్ట్రశాఖ కార్యదర్శి ఉస్మాన్ బిన్ సాల్లా ఈ సమాచారాన్ని తెలిపారు రాష్ట్ర సమైక్యత వివిధ మతాలవారికి వేర్వేరు నియోజక వర్గాలు ఉన్నూ భావ పరిగణన వెనుకబడిన తరగతులకు న చేయడం మొదలయిన అంశాలపై తమ పార్టీ పోటీ చేయగలదని అయన తెలియచేశారు.

ముస్లింలీగ్ ఎన్నికలలో పోటీ చేయడానికి ఏ ఇతర పార్టీలతోను పొత్తు కలుపదు మజ్లిస్ ఇత్తెహాదుల్ ముసల్మీన్ అభ్యర్థులకు పోటీగా మాత్రం తమ అభ్యర్థులను నిలుపబోదు

అమెరికా తీరంలో సోవియట్ జాలరి నౌకల పట్టివేత

జూనెగ్ (అలాస్కా), జనవరి 18 (ఎ.పి)

అమెరికన్ తీరగస్తీ నౌకలు నిర్బంధించిన సోవియట్ చేపల వేట నౌక అమెరికన్ సిబ్బందితోనవా నేడు తప్పించుకు పోయింది

అమెరికన్ గస్తీ నౌకలకు అవసరమైతే కాల్పులు జరపవలసిందిగా ఉత్తర్వులు జారీ అయినవి అయితే నాలుగు గంటలసేపు వెంటాడి, కాల్పులు జరపకుండా ఆ నౌకను అమెరికన్లు తిరిగి పట్టుకున్నారు

నుంచు గడ్డ తెలియాడుతుండే కాలింగ్ జలసంధి ప్రాంతంలో ఈ సంఘటన జరిగింది

అమెరికన్ తీర జలాలలో అక్రమంగా ప్రవేశించి చేపలుపట్టిన నేరంపై సోవియట్ జాలరి నౌకల బృందానికి నాయకత్వం వహిస్తున్న "లామట్"ను అమెరికన్ గస్తీ నౌకలు స్వాధీనపరుచుకొన్నాయి.

దానితో పాటే వారికి స్వాధీనమైన మరో సోవియట్ నౌక తప్పించుకొనే యత్నం చేయలేదు.

రెండవతరగతి రైలు ప్రయాణ సౌకర్యంరద్దు చేయరాదని నిర్ణయం

న్యూఢిల్లీ, జనవరి 18 (యు.ఎన్ ఐ)

రైళ్లలో రెండవతరగతి సౌకర్యాన్ని రద్దుచేయరాదని రైల్వేశాఖ నిర్ణయించింది

ఈశాన్య మండలంలో సంపూర్ణ ప్రతిపత్తితో మూడు కొత్తరాష్ట్రాలు

20-21 తేదీలలో ప్రధాని ప్రారంభోత్సవం

న్యూఢిల్లీ, జనవరి 18 (యు.ఎన్ ఐ)

ఈశాన్యమండలంలో సుమారు నలభై లక్షలమంది ప్రజల అభీష్టానుసారం సంపూర్ణ ప్రతిపత్తికల మూడు కొత్త రాష్ట్రాలు యీనెలలో అవతరిస్తున్నాయి.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ యీ నెల 20,21 తేదీలలో త్రిపుర, మణిపుర్ మేఘాలయ రాష్ట్రాల అవతరణకు పారంభోత్సవం జరుపుతారు

ఈ మూడు కొత్త రాష్ట్రాలలో కలసి దేశంలోని రాష్ట్రాల మొత్తం సంఖ్య 21కి పెరుగుతుంది

మేఘాలయ త్రిపుర రాష్ట్రాలకు బంగ్లాదేశ్‌తో సరిహద్దు ఉన్నది. మణిపూర్ రాష్ట్రానికి తూర్పున దక్షిణాన బర్మాతో సరిహద్దు ఉన్నది.

మూడు కొత్త రాష్ట్రాలలో విస్తీర్ణం దృష్ట్యా మేఘాలయ అతిపెద్దదైతే త్రిపుర చివరి స్థానం వహిస్తాయి.

త్రిపుర అతిపాచీన దేశీ సంస్థానాలలో ఒకటి. 1300 సంవత్సరాల కాలం ఒకేరీతి రాజవంశపాలన కింద ఉండినది స్వాతంత్ర్యానంతరం 1949 అక్టోబర్ 15వ తేదీ భారతయూనియన్‌లో విలీనమైన త్రిపుర 'సి' తరగతి రాష్ట్రమైనది 1956లో రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ అనంతరం కేంద్రపాలిత ప్రాంతమైనప్పటి నుండి చీఫ్ కమిషనర్ పాలనలో ఉన్నది.

త్రిపుర జనాభా 15 లక్షలా 60 వేల మందిలో 4,80,000 మంది ఆదివాసులు

శాసన విధానసభలో 60 మంది సభ్యులు ఉండగా అందులో ఆదివాసులు షెడ్యూల్డు కులాలకు 19 స్థానాలు షెడ్యూల్డు తెగలకు ప్రత్యేకించినవి.

త్రిపురలో సాగవడి కిందకన్న భూమిలో 82 శాతం విస్తీర్ణంలో ఆహార ధాన్యాలు పండిస్తారు తేయాకు పంట ప్రధానమైనది. 50 తేయాకు తోటలు ఉన్నాయి.

తూర్పు దక్షిణంలో ఒర్మాతో సరిహద్దుకల మణిపూర్ ఉత్తరాన నాగాకొండలు అస్సామ్‌లోని కచార్ జిల్లాఉన్నాయి మణిపూర్ కూడా మాజీస్వదేశీ సంస్థానం 1947 ఆగస్టు 15వ తేదీ తాత్కాలిక ఏర్పాటు క్రింద భారత యూనియన్‌లో విలీనమై, 1949 అక్టోబర్ 15వ తేదీన విలీనీకరణ జరుపుకున్నది. ప్రజాప్రతినిధులు చట్టసభ కలిగినదైనది.

మణిపూర్ విధాన సభలో 60 స్థానాలు ఉంటాయి వ్యవసాయం ప్రజల ప్రధాన వృత్తి, చేనేతపరిశ్రమ కూడా చాలా మందికి పనులకు తగినదారుగా ఉన్నది.

దాదాపు రెండు సంవత్సరాల నుండి అస్సామ్‌లో అంతర్భాగంగా ఉపరాష్ట్రంగా ఉన్న మేఘాలయ సంపూర్ణ ప్రతిపత్తికల రాష్ట్రంగా అవతరించనున్నది 1970 ఏప్రిల్ 2వ తేదీ ఏర్పడిన మేఘాలయ ఉప రాష్ట్రానికి విడిగా విధానసభ, మంత్రిమండలి, సచివాలయం ఉన్నాయి.

మేఘాలయ రాష్ట్రానికి దక్షిణం, పశ్చిమాలలో బంగ్లాదేశ్‌తో సరిహద్దు ఉన్నది ఉత్తరాన బ్రహ్మపుత్ర లోయ తూర్పున కచార్ మికిర్ కొండలు సరిహద్దులు

మేఘాలయ రాష్ట్రంలో ఖాసి సంచార, జయంతి సంచార అధికారంగా ఉన్నాయి,

చక్కెర అంతర్ రాష్ట్ర రవాణాపై నిషేధం

న్యూఢిల్లీ జనవరి 18 (పి టి ఐ)

వ్యాపారులు ఒక రాష్ట్రంనుండి మరో రాష్ట్రానికి చక్కెర రవాణా చేయరాదని కేంద్రప్రభుత్వం నిషేధం విధించినది

ఈ ఉత్తర్వు ప్రజలందరికీ అమలులోకి వస్తుందని పరోక్షంగా ప్రకటించారు.

యుద్ధఖైదీల విడుదల కోరుతూ పాకిస్తాన్‌లో మహిళల ప్రదర్శన

ఇస్లామాబాద్, జనవరి 18 (ఎ.పి)

యుద్ధఖైదీలుగా భారతదేశంలో నిర్బంధంలో ఉన్న పాక్ సైనికులను విడుదల చేసి స్వదేశానికి తిరిగిపంపాలని నినాదాలు చేస్తూ వందలాది మంది మహిళలు బాలబాలికలు నేడు అమెరికా రష్యా, స్విట్జర్లాండ్ రాయబార కార్యాలయాల వద్దకు ఊరేగింపుగా వెళ్లారు

ఈ ఊరేగింపులోని మహిళలు అమెరికా రాయబార కార్యాలయం ఎదుట ప్రదర్శన సాగిస్తున్నప్పుడు "మమ్మల్ని బతకనీయండి మేము జీవించలేము" అని నినాదాలు చేసారు.

రష్యా స్విట్జర్లాండ్, రాయబార కార్యాలయాల ఎదుట అంతర్జాతీయ రెడ్ క్రాస్ స్థానిక శాఖ కార్యాలయం ఎదుట కూడా ఇదేవిధమైన ప్రదర్శన చేసారు

అమెరికా రాయబార కార్యాలయం రాజకీయ సంబంధాల విభాగపు గ్రావిమ్ ఈ ప్రదర్శకుల నుద్దేశించి ప్రసంగిస్తూ యుద్ధ ఖైదీల విడుదలకై పాకిస్తాన్ మీద లభించిన మార్గంతో తక్కువ ప్రయత్నంతో దొరకుతుందని అన్నారు.

భారతదేశంలో యుద్ధఖైదీలను మంచిగా చూడడం లేదనడానికి రుజువేమీలేదని అయన పరిశీలించారు.

స్విట్జర్లాండ్ రాయబారి జాక్వెస్ మాతిత తన కార్యాలయంవద్ద ఈ పరిస్థితులను దృష్టిలోఉంచి వచ్చినగిన్నూ, యుద్ధ ఖైదీలను మంచిగా చూడాలని భారత పాకిస్తాన్ దేశాలను తమ ప్రతిత్వం కోరినదని చెప్పారు

తప్పించుకున్న పాక్ యుద్ధఖైదీ అరెస్టు

లక్నో జనవరి 18 (యు.ఎన్ ఐ)

మణిపూర్ రైల్ స్టేషనులో పాకిస్తాన్ యుద్ధఖైదీ నొకరిని అరెస్టుచేశారు ఈయుద్ధఖైదీ ఎక్కడి నుండి తప్పించుకున్నదీ ఎప్పుడు తప్పించుకున్నదీ ఇంకా వివరాలు తెలియలేదు.

కర్బలామైదాన్ వద్ద కారు ప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలు

సికిందరాబాద్, జనవరి 18

సికిందరాబాద్ కర్బలామైదాన్ ప్రాంతంలోని వండింగ్ హౌసికి చెందిన పెద్దకుమారుడు నేటిరాత్రి ఒక కారు ఢీకొన్న ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు.

పెద్దకూతురినప్పటికి అందులోఉన్న ఇద్దరువ్యక్తులుదైవికంగా బైటపడ్డారుకారులో ఉన్న ముగ్గురిలో ఇద్దరు వ్యక్తులు మరుక తీవ్రంగా గాయపడ్డారు కారు వూర్తిగా దెబ్బతిన్నది కారు ఢీకొన్న చోట ఒక విద్యుత్‌స్తంభం వంగిపోయింది.

గాయపడిన వ్యక్తులను ఆస్పత్రిలో చేర్చారు.

ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ ఎ.ఎస్. రూమ్ మృతి

న్యూఢిల్లీ, జనవరి 18 (యు ఎన్ ఐ)

ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ శ్రీ ఎ.ఎస్ రూ గుండెపోటువల్ల నేటి రాత్రి మరణించారు అయన వయసు 60 సంవత్సరాలు.

పంచాంగం

బుధవారం, జనవరి 19

స్వస్తిశ్రీ శాలివాహన శకాబ్దము నందు శోభకృత్ సంవత్సర మాఘ శుక్ల తదియ మధ్యాహ్నము గం 12-21 నిం॥ వరకు ఉదుపరి చవితి శతభిషం రాత్రి (అలాగు జామున గం. 4-01 నిం॥ వరకు. తర్వాత పూర్వాభాద నక్షత్రం మధ్యాహ్నం గం 12-08 నిం॥ నుండి గం. 1-34 నిం॥ వరకు.

దినమంతయూ నిర్విఘ్నాదాయముగా నుండును.

ఉదయము కొత్త వ్యాపారముల ప్రారంభమునకు, వయోజనులకు ఉద్యోగ ప్రయత్నములకు స్వీకృతినిచ్చు కాలము. క్రీడారంగ సంబంధ విషయములకు, గృహప్రవేశ యందు మార్పులకు, బంధువులతుండి సహాయాపేక్షకు శుభము

మధ్యాహ్న పాయం సమయములు వ్యాపార సంబంధ విషయములకు, ప్రయాణములకు, ఉద్యోగ ప్రయత్నములకు, స్వీకృతినివ్వకూడదు, అహితరంగ సంబంధములకు శుభము

వ్యాపారరంగం:- వింత, బంగారములు, స్థాపకులు, పేరధరహిత్యము. నూనెలు, కూరగింజలు, వస్త్రి, జనవరి యథాతథముగా నుండును

ఆంధ్రభూమి

బుధవారం, 19 జనవరి 1972

యుద్ధానంతర జటిల సమస్యలు

బ్లాను నిజం:- యిటీవలి యుద్ధంలో జగదాశ్చర్యకరి విజయాన్ని సాధించాము:- ఐతే, అస్తమానమూ దాన్నే తలచుకుని మురిసిపోతూ హర్షోద్వేగం ఎంతవరకూ సమంజసం:. ఎడతెగని స్వోత్కర్ష వివేక లక్షణం కాదు:- పరిణతి చెందినజాతి యింకొంచెం ముందుకు చూసి, భావి కార్యక్రమాన్ని నిర్ణయించుకోవాలి

కల్లలుకాగానే పండుగకాదు:- యుద్ధ భారాన్ని మించిన గురుతర సమస్యలు యికనుండి వరసగా ఎదుర్కొంటాయి.

1971 సంవత్సరమంతా యిచుమించు బాంగ్లాదేశమూ, కాందిశీకులూ,- ఆ రెండు సమస్యలతోనే గడిచిపోయింది:- 1972లో సైతం మనల్ని బాంగ్లా సమస్య వెంటాడుతుంది:- తప్పదు:- యుద్ధానంతరం లోలెడు సమస్యలు వచ్చిపడ్డాయి:- రణరంగంలో విజయం రెండుమూడు బెరదలను మాత్రమే పరిష్కరించి, తద్వారా దఱజనున్నర అసాధారణ సమస్యలు సృష్టించింది:- వాటిసంగతేమిటి?

ఎట్టకేలకు కాందిశీకులు గృహోన్ముఖులవుతున్నారు:- వారిని స్వదేశం తరలించడానికి ఏర్పాట్లన్నీ మన ప్రభుత్వమే చేబట్టింది;- వాళ్లు ప్రాణాలు అరచేత పట్టుకుని, కట్టుబట్టలతో వచ్చినా, తరిగి వచ్చించడానికి బోలెడంత ఖర్చు తప్పదుగదా?

ఒక సత్కార్యాన్ని విజయవంతంగా ముగించి, ఎంతో త్యాగంచేసి మానవత్వాన్ని నిరూపించామనే సంతృప్తి చాలును:- అది ఎంతో అమూల్యమైనది:- కాందిశీకులతోలిపి ఏడున్నర కోట్ల ప్రజల కృతజ్ఞత సంపాదించాము.

అంతటితో కథ పరిసమాప్తమైతే కావలసినదేమున్నది:- కాని, యింకా బోలెడుకథ మిగిలింది

కాందిశీకులను బాంగ్లాదేశానికి తరలిస్తూ, అదే సమయంలో పాక్ యుద్ధ ఖైదీలను అక్కడి నుండి మనదేశానికి మోసుకు వస్తున్నాము:- వాళ్ళ సంఖ్య ఒకలక్ష దాటుదుగాని, ఒక్కొక్క పాక్ సైనికుడూ పదిమంది కాందిశీకులతో సమానం:. పాక్ సైనికఅధికారు పాతికమంది కాందిశీకులతో సమానం:- లేదా యింకొంచెం ఎక్కువే అనాలి:- ఎంచేతంటే "జెనీవా కన్వెన్షన్" అటూ,- ఒక బంధనం ఉంది:- దాన్ని మన్నించాలి:- పాక్ సైనికులనూ, అధికారులనూ మర్యాదగా చూసి, సత్కరించాలి:- వారి హోదాలకు తగిన సదుపాయాలన్నీ అందించాలి:- కొంచెం లోపం జరిగినా అంతర్జాతీయ రెడ్‌క్రాస్ సంఘం వారు మన ప్రభుత్వాన్ని మందలిస్తారు:- మన ధవళ కీర్తికి కళంకం రాకూడదు;- తమకు వసతి ఏర్పాట్లూ, భోజన సదుపాయాలూ అన్నీ హాయిగా ఉన్నాయనీ, మన సమూనుకంగా ఉందనీ ఒక పాక్ యుద్ధ ఖైదీ అన్నాడు:. విదేశవర్తిక విలేకరి ఒకాయన ప్రశ్నిస్తే అలా జవాబు చెప్పాడు:- అంతటితో ఆగినా బాగుండును:- -"మమ్మల్ని భారత రక్షణ దళాలవారు బాధలు పెడతారేమోనని మొదట్లో హడలిపోయాము;- కాని మా పని హాయిగా ఉంది:- ఉదయం కోడిగుడ్ల ఉపాహారం, మధ్యాహ్నం, రాత్రి కోడిపలావ్ భోజనం, భారతదేశానికి మేము అల్లుళ్ళవలె సుఖంగా ఉన్నాము "- అన్నాడు:- "అల్లుడి" సామ్యం తెచ్చిన పాక్ ఖైదీని శిక్షించాలి:- అతిథి సత్కారం మితిమీరితే యిలాంటి కూతలే వస్తాయి.

లక్షమంది ఖైదీలలో వాడొకడు;- ఏదో కూశాడు వరవా లేదు;- కాని యీ లక్షమంది ఖైదీలూ మనదేశంలో ఎంతకాలం యిలా కోడి పలావ్‌లు తింటూ కూర్చుంటారు:- పాకిస్తాన్‌కు తరలించాలికదా:- వీళ్ళు మరానా రకం కాందిశీకులు;- ఎలా వదిలించుకోవాలి?-

—అదే పెద్ద సమస్య:- వాళ్ళ విషయంలో బాంగ్లాదేశ్ ప్రధాని షేక్ ముజీబుర్ రహమాన్‌తో సంప్రదించాలి:- దారుణ హత్యాకాండలూ, గృహదహనాలూ, మహిళలపై అత్యాచారాలూ, చేసి రాక్షసులవలె ప్రవర్తించిన వారిపై ప్రత్యేక న్యాయస్థానంలో విచారణ జరుగుతుందని మన ప్రభుత్వం స్పష్టం చేసింది;- నేరస్థుల నందరినీ బాంగ్లాదేశ్ ప్రభుత్వం విచారణచేసి శిక్షిస్తుందనీ, అలాంటివాళ్ళకు "జెనీవా కన్వెన్షన్" నియమావళి వర్తించదనీ ఐక్యరాజ్యసమితికి తెలియచేసింది

అభియోగాలు తయారుచేసి, విచారణ ప్రారంభించడానికి సమయం పడుతుంది:- సన్నాహాలు చేస్తున్నట్లు బాంగ్లా ప్రధాని వెల్లడించారు:- అంతేకాదు:- ఇంకొక పథకాన్ని బాంగ్లాబంధు ఆలోచిస్తున్నారని కొందరు రాజకీయ వ్యాఖ్యాతలంటున్నారు:- బాంగ్లాదేశ్‌లో స్థానికులు కానివాళ్ళు ప్రస్తుతం 13 లక్షలమందిఉన్నారట:- వాళ్ళలో అత్యధికులు బీహారీలు;- స్వమతస్థులేగాని, అన్యప్రాంతం వాళ్ళు:- రాక్షస చర్యలు కొనసాగించడంలో యాహ్యాఖాన్ సైనికులకు వాళ్ళు తోడ్పడినట్లు రుజువైంది:- సమయం దొరికితేవాళ్ళపై ప్రతీకార చర్య తీసుకోవాలని బాంగ్లా ప్రజలు ఎదురుచూస్తున్నారు:- వాళ్లను బాంగ్లాదేశ్ నుండి పాకిస్తాన్‌కు పంపించివేస్తే, ఉద్రేకాలు చల్లారుతాయి:- బాంగ్లాదేశస్థులు సుమారు 4 లక్షల మంది పాకిస్తాన్‌లో జీవిస్తున్నారు:- జనాభా మార్పిడి వాంఛనీయమని ముజీబ్ భావిస్తున్నారట.

ఐతే- పాక్ ప్రెసిడెంట్ జుల్ఫికర్‌అలీభుట్టో సులభంగా అంగీకరిస్తాడా:- 93 వేల యుద్ధ ఖైదీల అప్పగింతను బేరంపెడితే భుట్టోను కొంతవరకూ లొంగదీయవచ్చునని ముజీబ్ ఆలోచనా వేశారంట.

అంటే ఏమిటి:- బాంగ్లాదేశ్‌లో ఉన్న యితర ప్రాంతాల 18 లక్షల మంది మనదేశంలో ఉన్న లక్షమంది పాక్ యుద్ధ ఖైదీలు, పాకిస్తాన్‌లోని 4 లక్షల బాంగ్లాదేశీయులు,- పీళ్ళందర్నీ అటూయిటూ తరలించాలి:- నిజానికి యీ జనాభా మార్పిడి మనకు సంబంధించినది కాదు:- ఐనా యిరుక్కున్నాము - ప్రముఖపాత్ర నిర్వహించాలి

వీటి మధ్యలో మరొక సమస్య ఉంది:- బాంగ్లాదేశ్‌లో మన దళాలలో అధికభాగం వెనక్కు వచ్చేశాయి:- ఐనా, కొన్నివటాలాలు యింకా అక్కడున్నాయి:- మన సైన్యాలక్కడ ఎంతకాలం ఉండాలో ముజీబ్ నిర్ణయించాలి:- ఆయనకోరినంతకాలం అక్కడే ఉండాలి: పొమ్మన్న వెంటనే వెనక్కు రావాలి:- బాంగ్లాదేశ్‌లో పోలీస్‌శాఖను అట్టడుగునుండి పునర్నిర్మించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి:- అందే పటిష్టమైన పోలీస్‌శాఖ లేదని అర్థం:- విమోచన పోరాట సమయంలో ముక్తివాహిని, గణవాహిని, ముజీబ్‌వాహిని,— మొదలైన వాహినులెన్నో ఆవిర్భవించాయి:- పోరాటం ముగిసిందిగాని, స్వతంత్రతయోధులందరిదగ్గరా ఆయుధాలున్నాయి:- బాంగ్లాదేశ్ అంతటావాళ్లు యథేచ్ఛగా సంచరిస్తున్నారు:- తొమ్మిది మాసాలపాటు గెరిల్లా పోరాటంలో పాల్గొన్న యువకులను ఒక్కసారిగా దారికి తీసుకురావడం అసాధ్యం:- వాళ్లందరూ ఎనలేని త్యాగం చేసిన దేశభక్తులు:- మంచిమాటలతో సర్దిచెప్పాలిగాని శాసించడానికి వీల్లేదు;— మార్గాంతరమేమిటి?

మన సైన్యాలు అక్కడ ఉన్నంతవరకూ శాంతిభద్రతలు కాపాడతారు:- ఐతే, భారత సైన్యాలు బాంగ్లాదేశాన్ని ఆక్రమించుకున్నాయని పాక్ ప్రెసిడెంట్ భుట్టో విష్ణప్రచారం చేస్తున్నాడు:- పోనీ, అతడి ప్రచారాన్ని విస్మరించినా మన సైన్యాల ఉపసంహరణ అనంతరంగాని బాంగ్లాదేశాన్ని అధికారికంగా గుర్తించడానికి వీల్లేదని కొన్ని దేశాలు అభిప్రాయపడుతున్నాయి:- షేక్ ముజీబుర్ రహమాన్‌కు ఆ సంగతి తెలుసును:- మన సైన్యాల ఉపసంహరణ ఒకరకంగా అవసరం, కొంత కాలంపాటు అక్కడ ఉండడం యింకొకవిధంగా అవసరం:- "మా ప్రభుత్వం అభ్యర్థించినందువల్లనే భారత సైన్యాలిక్కడ ఉన్నాయి."- అని బాంగ్లాబంధు గట్టిగా ప్రకటించలేరు:- సుస్థిర ప్రభుత్వం ఏర్పడి దేశమంతా స్వాధీనంలో ఉంటే భారత రక్షణ దళాల అవసరం దేనికి?- అని విదేశాలు ప్రశ్నిస్తాయి:- లేదా గుర్తించడానికి మరి కొంతకాలం నిరీక్షిస్తాయి:- మన సైన్యాలను వెనక్కు పంపించాలంటే, అక్కడ తతంగం యింకా పూర్తి కాలేదు;- ముజీబ్ ఒక నిర్ణయానికి రాలేకపోతున్నారు.

సైన్యాలను వెనక్కు రప్పించడం మనకు సైతం చాలా అవసరం:- మన సమస్యలు బోలెడున్నాయి;- కర్తవ్యాన్ని నెరవేర్చాక, సైన్యాలను వెనక్కు రప్పిస్తేనే మంచిది

మన విజయాన్ని సాధించాముగాని, అందులోంచి ఉద్భవించిన సమస్యలన్నీ పరిష్కారంకోసం నిరీక్షిస్తున్నాయి:- నిర్ణయాలు, కార్యక్రమాలు ఏవీ మన చేతుల్లో లేవు;- అన్నిటినీ ముజీబ్ నిర్ణయించాలి;- యుద్ధ ఖైదీలలో ఎందరిని బాంగ్లాదేశ్ ప్రభుత్వానికి అప్పగించాలి?- తక్కినవాళ్ల విషయంలో పాక్ ప్రభుత్వంతో సంప్రదింపులు ప్రారంభించాలికదా?- వాళ్ళు ఎంతకాలం మన దేశంలో కూర్చుంటారు?- అదికూడా ముజీబ్ నిర్ణయించాలి.- జనాభా మార్పిడి పథకాన్ని బాంగ్లా ప్రధాని ఆలోచిస్తున్నారు:- రాజకీయ పరిశీలకులు రకరకాలుగా ఊహిస్తున్నారు.- సోవియట్ రష్యా యింతవరకూ బాంగ్లాదేశాన్ని ఎందుకు గుర్తించలేదు:- ఖుర్దును లొంగదీసే తమ ప్రాబల్యంలోకి తీసుకోవాలని సోవియట్ పాలకులు ప్రయత్నిస్తున్నారట:- అందుకే బాంగ్లాదేశ్ గుర్తింపు వాయిదా వేస్తున్నారట;- మన రక్షణ దళాలు పాక్ భూభాగాన్ని కొంచెం ఆక్రమించుకున్నాయి:- మొత్తం సమస్యలన్నిటినీ దొంతరగా పేర్చి మూడు రాజ్యాలూ కూర్చుని పరిష్కారాన్ని సాధించాలి - అది ఎంతవరకూ సాధ్యమో ముందు తెలియాలిగాని, ప్రస్తుతం ఒక విషయం స్ఫుటంగా తెలిసిందికదా?- మన విజయాన్ని సాధించిన మన సమస్య లెక్కువైనాయి.

మరి పదేళ్ళలో విద్యుదుత్పాదనశక్తి 520 లక్షల కిలోవాట్లకు పెరుగుదల

న్యూఢిల్లీ, జనవరి 18 (యు ఎన్. ఐ)

1980-81 సంవత్సరంనాటికి దేశంలో విద్యుదుత్పాదనశక్తి 520 లక్షల కిలోవాట్ల స్థాయికి పెరుగుతుంది విద్యుచ్ఛక్తి రంగం అభివృద్ధికి జరిగేపని విద్యుచ్ఛక్తికి విపరీతంగా పెరుగుతున్న డిమాండ్‌ను తట్టుకోగల విధంగా తయారుచేసిన దశవర్ష పథకం పైవిధంగా తలపెడుతున్నది

దేశం మొత్తంమీద 80 శాతం గ్రామాలకు విద్యుదీకరణకు దశవర్ష పథకంలో అవకాశం కల్పించారు అనేగా గ్రామీణ జనాభాలో సూదికి సగటుమందికి విద్యుచ్ఛక్తి సౌకర్యం అందుబాటులోకి వస్తుంది

పాతాళ బావిగా తయారు చేసిన దశవర్ష పథకంలో, విద్యుదుత్పాదనకు సంబంధించి దానున, వచ్చేవర్షాలలో నిర్ణీత లక్ష్యాన్ని సాధించడం కోసం కొత్తగా తెచ్చవలసిన విద్యుదుత్పాదన పథకాలను పేర్కొని ఉన్నారు

విద్యుదుత్పాదన నిరాటంకంగా, తక్కువ ఖర్చుతో జరిగేట్టు చూడడానికి, విద్యుదుత్పాదనకు అనువరించిన విధాన పద్ధతులను సమన్వయ పరచాలని కొలిపారాగ సంకల్పించారు.

విద్యుదుత్పాదనలో సాంకేతికపరమైన కొత్త పద్ధతులను అనుసరిస్తారు

విద్యుచ్ఛక్తి సరఫరా, విద్యుచ్ఛక్తి వినియోగం అనే అంశాలకు సంబంధించి ప్రాంతీయ అసమానతలను తొలగించడం కూడా దశవర్ష పథకం క్రింద కృషి జరిగేస్తారు.

దశవర్ష పథకం విజయవంతంగా అమలు జరిగిన తర్వాత దేశంలో విద్యుచ్ఛక్తి తలసరి వినియోగం సగటున 90 కిలోవాట్ల (అవర్) సాయి నుండి 1971 సంవత్సరం నాటికి 240 కిలోవాట్ల స్థాయికి పెరుగుతుంది

నిర్మల్‌లో స్వామి వివేకానంద జయంతి

నిర్మల్, జనవరి 18

ఆదిలాబాద్ జిల్లా, నిర్మల్‌లోని నరసింహ కళామందిర్‌లో ఆదివారం శ్రీ స్వామి వివేకానంద జయంతి జరిగింది. ఈ ఉత్సవ కార్యక్రమానికి ఆర్యసమాజ్ అధ్యక్షుడు శ్రీ ఎమ్ పాలి. కాగూర్ అధ్యక్షత వహించారు.

శ్రీ స్వామి వివేకానందను గూర్చి శ్రీ శివకుమార్, శ్రీ వెంకటనారాయణ మొదలైనవారు పిల్లలకు ఉద్బోధించారు.

నరసింహ శిశుమందిర్ రాజేశ్వరి దయానంద రాజేశ్వర్ న్యాయశేఖర్, కృష్ణ మొదలైనవారు వివేకానందసూక్తులు పఠించారు నహబేద్ దేశభక్తి గీతము పఠించారు

ప్రధానాధ్యాపకులు శ్రీ ఎస్. కోమరాజు వందన సమర్పణ చేశారు

లెబనాన్‌కు ఫ్రాన్స్ ఆయుధ సరఫరా

కైరో, జనవరి 18 (యు ఎన్. ఐ)

లెబనాన్‌కు ఆయుధాలు సరఫరా చేయడానికై ఫ్రాన్స్ సరఫరాదారులు తమ చర్చలు కొనసాగిస్తున్నట్టు వార్తా సంస్థ ప్రచురించినది.

సైదాబాద్‌లో ప్రసన్నాంజనేయ దేవాలయం కమిటి

హైదరాబాద్, జనవరి 18

సైదాబాద్‌లోని ప్రసన్నాంజనేయస్వామి దేవాలయం కమిటి వారు పర్వ గ్రామంగా ఈ క్రింది వారు గత ఆదివారంనాడు శ్రీ వి. వెంకటస్వామి అధ్యక్షతన ఎన్నికైనారు

అధ్యక్షుడు శ్రీ ఇ. రాజలింగం, ఉపాధ్యక్షులు శ్రీ వి. వెంకటస్వామి, ప్రధాన కార్యదర్శి: శ్రీ డి. మల్యాలు, సంయుక్త కార్యదర్శి: శ్రీ ఎస్. లక్ష్మీనారాయణ, ఆర్గనైజింగ్ కార్యదర్శులు: శ్రీ ఎ. మోహన్‌రావు శ్రీ వి. సత్యనారాయణ, కోశాధికారి: శ్రీ కె. బాబూరావు

రి 15 మంది సభ్యులు.

శ్రీ పి. నారాయణ వందన సమర్పణ చేశారు.

మనకు లొంగిపోయిన పాక్ సైనికులపై విచారణకై అభ్యర్థన

హైదరాబాద్, జనవరి 18

బంగ్లాదేశ్‌లో మన సైన్యాలకు లొంగిపోయిన పాక్ సైనికులను జనీవా ఒప్పందం పేరుతో యుద్ధ ఖైదీలుగా పరిగణించకుండా యుద్ధ నేరస్థులుగా వారిపై విచారణ జరిపించి తగిన శిక్ష విధించాలని కోరుతూ తెలంగాణ రాజకీయ బాధితుల సంఘ సమావేశంలో ఒక తీర్మానం ఆమోదించారు.

బంగ్లాదేశ్‌లో గృహదహనాలు, మానభంగాలు, లూటీలు మొదలైన అకృత్యాలకు కారకులైన పాక్ సైనిక ముష్కరులని పేర్కొంటూ జరిపిన విచారణ ఆధారంగా వారిని బంగ్లాదేశ్ ప్రభుత్వం ఒక అప్పజెప్పాలని కోరుతూ మరో తీర్మానం ఆమోదించారు.

తెల్లజెండాలు చూపి మోసంచేసి మన జవాన్లను హతమార్చిన పాక్ దుండగులపై సత్వర న్యాయాన్ని త్వరితం కఠినతరమైన శిక్షలు విధించాలని కోరుతూ తీర్మానించారు

ఈ తీర్మాన ప్రతులను రాష్ట్రపతికి, ప్రధానికి రక్షణమంత్రి, సైనిక చీఫ్ మానెక్‌షాకు పంపించారు

భారత పాకిస్తాన్ యుద్ధ సమయంలో మనకు సంపూర్ణ మద్దతును అందజేసిన సోవియట్ రష్యాకు కృతజ్ఞతలు చెబుతూ అమోదించిన మరో తీర్మానాన్ని రష్యాలోని సోవియట్ యూనియన్ రాయబారికి పంపించారు

పాకిస్తాన్‌కు ప్రపంచ బ్యాంకు రుణ సహాయంపై చర్చలు

న్యూఢిల్లీ, జనవరి 18 (పిటిఐ)

పాకిస్తాన్‌లో అభివృద్ధి కార్యక్రమాలకు అవసరమైన నిధులను అందజేయడానికై ప్రపంచ బ్యాంకు ప్రతినిధి శ్రీ పీటర్ కాస్టన్ పాకిస్తాన్ రాజధాని ఇస్లామాబాద్‌లో ఉన్నారని భారతులతో జరిపిన చర్చలు కొనసాగిస్తున్నట్టు పాకిస్తాన్ రేడియో ప్రకటించింది.

మైసూరులో మితవాద కమ్యూనిస్టులతో కాంగ్రెస్ ఎన్నికల పొత్తు

ప్రదేశ్ కమిటి అధ్యక్షుడు దేవరాజ్‌అర్స్ వెల్లడి

బెంగుళూరు, జనవరి 18 (యు ఎన్ ఐ)

మార్చిలో జరుగనున్న అసెంబ్లీ ఎన్నికలలో తమ పార్టీ మితవాద కమ్యూనిస్టు పార్టీతో సర్దుబాట్లు చేసుకుంటుందని మైసూరు ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి అధ్యక్షుడు శ్రీ దేవరాజ్ అర్స్ తెలియజేశారు

గత ఎన్నికలలో మితవాద కమ్యూనిస్టు పార్టీ గెలుపొందిన రెండు స్థానాలను ఆ పార్టీకి వదిలి వేస్తామని ఆయన చెప్పారు

శ్రీ అర్స్ గతరాత్రి ఢిల్లీనుండి తిరిగి వచ్చారు

డి యం కె లేక మనిలీగ్‌లతో ఎన్నికల సర్దుబాట్ల ప్రసక్తి లేదని ఆయన అన్నారు.

జిల్లా కేంద్రాలలో యువకులకు ప్రాధాన్యత ఇస్తామని ఆయన పేర్కొన్నారు.

పార్టీలో పదవులలో ఉన్నవారు పోటీ చేయరాదన, షౌకత్ అహ్మద్ తన్వీర్ తదితరులు పోటీ చేయరాదని నిర్ణయించుకున్నట్లు ఆయన తెలిపారు.

బొమ్మకల్ గ్రామంలో హరిజన కాలనీకి శంకుస్థాపన

(ఆంధ్రభూమి విలేకరి)

కరీంనగర్, జనవరి 18

కరీంనగర్ పంచాయతీ సమితికిచెందిన బొమ్మకల్ గ్రామంలో హరిజన కాలనీకి గత శనివారంనాడు జిల్లాకలెక్టరు శ్రీ ఎస్. వి సుబ్రహ్మణ్యన్ శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశానికి సమితి అధ్యక్షుడు శ్రీ ఇ గోపాల్‌రావు అధ్యక్షత వహించారు

కరీంనగర్‌లోని జిల్లా హరిజనహౌసింగ్ సొసైటివారు 2లక్షల 16వేల రూపాయలు మంజూరు చేసారనీ, 1971-72 సంవత్సరంలో హరిజనులకు గృహనిర్మాణానికై ఒక్కొక్క గృహానికి 1800 రూపాయల వంతున 3260 గృహాలవారికి రుణాలు అందచేస్తారనీ, హరిజనులకు ప్రభుత్వం ఇళ్ళస్థలం కేటాయించినట్లే సొసైటివారు హరిజన కాలనీలు నిర్మించడానికి ఉద్దేశించిన జిల్లా కలెక్టర్ తెలియ చేసారు.

వసతిగల నిర్మించే హరిజన కాలనీలో 87గృహాలు నిర్మించనీ, దాదాపు మనుబోలపురం కొత్తపల్లి, నాగుర్ మొదలైన గ్రామాలలోకూడా ఇదేవిధంగా హరిజన కాలనీలు త్వరలో నిర్మిస్తారనీ సమితి అధ్యక్షుడు శ్రీ గోపాలరావు వివరించారు.

ఆతర్వాత డివిజనల్ కోఆపరేటివ్ అధికారి శ్రీ కె రామనరసింహులు, జిల్లాపంచాయతీ అధికారి శ్రీ పాపారావు, టి. డి. వో శ్రీ అజీముద్దీన్ ప్రభృతులు ప్రసంగించారు.

గ్రామ సర్పంచ్ శ్రీ టి. లొక్కారావు వందన సమర్పణ చేశారు.

ఛావనీ హరిజన మండలి ఎన్నికలు

హైదరాబాద్, జనవరి 18

ఛావనీ నాదే అలీజేగ్ యాదగిరిపురలోని హరిజన విజయభారతి మండలి సర్వసభ్య సమావేశము శనివారమునాడు శ్రీ రామస్వామి అధ్యక్షతన జరిగినది. ఈ క్రింది వారు కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనారు.

అధ్యక్షుడు: జి వెంకటేశం, ఉపాధ్యక్షులు: దనిరాజ్, నారాయణస్వామి కార్యదర్శి: తుల్జారామ్, సహాయ కార్యదర్శులు: లాక్ష్మీరావు సర్దింగరావు, కోశాధికారి: మోహన్‌లాల్, ఆర్గనైజింగ్ కార్యదర్శి: శ్రీహరి సభ్యులు ఏ. రామచరణ్, బి. కె వెంకట్‌రావ్, యం సత్యనారాయణ, వి. గోపాల్, ఎస్ జి.సత్యనారాయణ,ఎన్.రాజ సర్వయ్య, వి స్వామి, బి.ఆర్. జనార్దన్, యం.ఆర్. సత్యనారాయణ.

మనకు లొంగిపోయిన పాక్ సైనికులపై విచారణకై అభ్యర్థన

హైదరాబాద్, జనవరి 18

బంగ్లాదేశ్‌లో మన సైన్యాలకు లొంగిపోయిన పాక్ సైనికులను జనీవా ఒప్పందం పేరుతో యుద్ధ ఖైదీలుగా పరిగణించకుండా యుద్ధ నేరస్థులుగా వారిపై విచారణ జరిపించి తగిన శిక్ష విధించాలని కోరుతూ తెలంగాణ రాజకీయ బాధితుల సంఘ సమావేశంలో ఒక తీర్మానం ఆమోదించారు.

బంగ్లాదేశ్‌లో గృహదహనాలు, మానభంగాలు, లూటీలు మొదలైన అకృత్యాలకు కారకులైన పాక్ సైనిక ముష్కరులని పేర్కొంటూ జరిపిన విచారణ ఆధారంగా వారిని బంగ్లాదేశ్ ప్రభుత్వానికి అప్పజెప్పాలని కోరుతూ మరో తీర్మానం ఆమోదించారు.

తెల్లజెండాలు చూపి మోసంచేసి మన జవాన్లను హతమార్చిన పాక్ దుండగులపై సత్వర న్యాయాన్ని త్వరితం కఠినతరమైన శిక్షలు విధించాలని కోరుతూ తీర్మానించారు

ఈ తీర్మాన ప్రతులను రాష్ట్రపతికి, ప్రధానికి రక్షణమంత్రి, సైనిక చీఫ్ మానెక్‌షాకు పంపించారు

భారత పాకిస్తాన్ యుద్ధ సమయంలో మనకు సంపూర్ణ మద్దతును అందజేసిన సోవియట్ రష్యాకు కృతజ్ఞతలు చెబుతూ ఆమోదించిన మరో తీర్మానాన్ని ఢిల్లీలోని సోవియట్ యూనియన్ రాయబారికి పంపించారు

నేషనల్ కాన్వాస్ కంపెనీ కార్మికులనుండి నూతన కార్యవర్గసభ్యులు కూర్చున్నవారు. మహమ్మద్‌గౌసుద్దీన్, ఆర్. వకార్, జి శంకర్ ఎస్ ఆర్ మల్లేశ్. ప్రెసిడెంట్. జాగీర్‌సింగ్, ఎన్ కృష్ణ, ఆర్. రామమోహనరావు, నిలుచున్నవారు: ఎమ్. సదానందం టి మహేశ్‌సింగ్, ఎమ్ సదానంద్. సి పద్మరావు, కె బి. షజార్, కాలిస్

జనరల్ ప్రాక్టీషనర్ల కాలేజి వైద్య సమితి

హైదరాబాద్, జనవరి 18

సుల్తాన్‌బజార్‌లోని జి.ఎమ్.ఎ.హాల్‌లో జనరల్ ప్రాక్టీషనర్ల కాలేజి వైద్య సమితి సర్వసభ్య సమావేశం గత ఆదివారం నాడు జరిగింది. ఈ కింది వారు కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.

చైర్మన్: డాక్టర్ శ్రీమతి ఎస్. సత్యలేకర్, వైస్ చైర్మన్: డాక్టర్ బంగారి చంద్ర, అధ్యయన వ్యవహారాల అధిపతి (డీన్): డాక్టర్ హరీష్ చంద్ర, గౌరవ కార్యదర్శి: డాక్టర్ ఆర్. కె. శర్మా, గౌరవ సంయుక్త కార్యదర్శి: డాక్టర్ వినోద్ కుమార్ సాహు, గౌరవకోశాధికారి: డాక్టర్ ఆర్. బి. దావర్.

మేనేజ్‌మెంట్‌బోర్డు: డాక్టర్ ఎస్. ఎన్. మూర్తి, కన్వీనర్ ఎమ్ జి సెయిన్‌సర్, డాక్టర్ ఎస్ వింధ్యేశ్వరరావు, డాక్టర్ ఎస్. ఎస్ రెడ్డి, డాక్టర్ ఎస్. ఆర్. జాగీర్దార్, డాక్టర్ ఎమ్ వి. అలూర్కర్ డాక్టర్ జి. శ్యామ్‌సుందర్.

పిల్లల పుస్తకాల పోటీ

న్యూఢిల్లీ, జనవరి 18

బాలల కోసం (5 - 14 సంవత్సరాల మధ్య వయసుగల వారి కోసం) ఉద్దేశించిన పుస్తకాలలో ఉత్తమమైన వాటిని ఎన్నిక చేసే నిమిత్తం 1970-71లో ప్రచురించిన పుస్తకాలు, లాత్వియలు పోటీకి పంపవలసిందిగా విద్యా పరిశోధన శిక్షణ వ్యవహారాల జాతీయ సంఘం కోరుతున్నది

16 పుస్తకాలకు నియ్యి రూపాయలు బహుమతులు ఇస్తారు వీటిలో రెండు హిందీ పుస్తకాలూ, అస్సామీ, బెంగాలీ, పంజాబీ, సింధీ, తమిళం, తెలుగు, కన్నడం, మలయాళం, మరాఠీ, ఒరియా, ఉర్దూ భాషలలో ఒక్కొక్క పుస్తకానికి ఇలా బహుమతులు ప్రదానం చేస్తారు. ఉత్తమంగా ఎన్నిక చేసిన పుస్తకాలలో బొమ్మలు వ్రాసిన చిత్రకారులకు కూడా ఒకటి రెండు బహుమతులు ఇచ్చే అవకాశం ఉన్నది. ఈ పోటీకి 1972 మార్చి 25వ తేదీలోగా పుస్తకాలు పంపవలెను

శ్రీ త్యాగరాయగానసభ కార్యవర్గం

సికింద్రాబాద్, జనవరి 18

శ్రీ త్యాగరాయగాన సభ సర్వసభ్య సమావేశం గత ఆదివారంనాడు జరిగింది. 1972 సంవత్సరం కార్యవర్గ సభ్యులుగా ఈ క్రింది వారు ఎన్నికైనారు.

సంపాదకుడు: శ్రీ ఎమ్. ఆనందం (పార్లమెంటు సభ్యుడు) శ్రీ పి వి. రామచంద్రరావు

అధ్యక్షుడు: డాక్టర్ వి. దయానందరావు, ఉపాధ్యక్షులు: శ్రీయుతులు సి పార్థసారథి, పి. పార్థసారథిరావు టి వి. సుబ్బారావు. ప్రధాన కార్యదర్శి: శ్రీ కళా సుబ్బారావు సంయుక్త కార్యదర్శులు: శ్రీ ఎస్ నారాయణ శ్రీ జి సత్యనారాయణ, కోశాధికారి: శ్రీ డి రామప్పపు

సభ్యులు. శ్రీమతి ఇందిరా జయరావు, శ్రీయుతులు కోటా రామప్పరావు ఎల్. శ్రీరాములు టి. వి. భద్రిరాజు, అవంచ సత్యనారాయణరావు. మరి 46 మంది.

బంగ్లాదేశ్‌కు త్వరలో స్వంత విమానసర్వీసు

కలకత్తా, జనవరి 18 (యు. ఎన్. ఐ)

రాకాను బంగ్లాదేశ్‌లోని ఇతర ప్రధాన పట్టణాలయిన చిటాగాంగ్, సిల్హెట్‌లకు పోయే రూటులో కలుపడానికి బంగ్లాదేశ్ స్వంత విమాన సర్వీసును ఏర్పాటుచేసుకుంటుంది.

స్వంత విమాన సర్వీసును ఏర్పాటు చేసుకోవడానికై ఒక్క ఫోకర్ ఫ్రండ్‌షిప్ విమానాలను కొనడానికి భారత దేశం హోలెండ్ బ్రిటనులతో బంగ్లాదేశ్ సంప్రతింపులను జరుపుతున్నది బంగ్లాదేశ్ కమ్యూనికేషన్స్ మంత్రి మన్సూర్ అలి ఈ సందర్భంగా కలకత్తాకు వచ్చారు

బంగ్లాదేశ్ ప్రభుత్వం ప్రస్తుతానికి అంతర్జాతీయ విమాన సర్వీసును ఏర్పాటు చేసే ఉద్దేశాన్ని కలిగిలేదని కలకత్తా ఢాకా మధ్య విమాన సర్వీసును ఏర్పాటు చేసే విషయం ఆలోచిస్తున్నామని మన్సూర్ అలి తెలిపారు.

బంగ్లాదేశ్‌కు అంతరంగిక ఎయిర్ సర్వీసును ఏర్పాటు చేయడానికి తగినంత మంది అనుభవజ్ఞులు సిబ్బంది ఉన్నారని ఒక నెల రోజులలోగా ఇట్టి సర్వీసును ఏర్పాటు చేయడం సాధ్యం కాగలదని ఆయన అన్నారు.

బంగ్లాదేశ్‌లోని అన్ని ప్రాంతాలలో రైళ్ళను పునరుద్ధరించడమైందని ప్రస్తుతం పరిమితంగా రైళ్ళు నడుస్తున్నాయని నెల రోజులలోగా యథా ప్రకారం రైళ్ళు నడుస్తాయని, ఈ లోగా కొంగొట్టిన రైలు బిడ్జిల మరమ్మతు పూర్తికాగలదని మన్సూర్ అలి తెలియ చేశారు

ప్రధానమైన హార్డింజ్, బైరబ్ రైలు బిడ్జిల మరమ్మతుకు నాలుగు నెలలు పడుతుందని ఆయన తెలియ చేశారు.

నదీ రవాణా సర్వీసులు యథాస్థితికి వచ్చాయని కొన్ని బోట్లను నడపవలసిందిగా భారత ప్రభుత్వాన్ని కోరామని,బంగ్లాదేశ్ వీ

వైట్ హౌస్ చర్చలు వెల్లడి కాకుండా కట్టు దిట్టాలు

అధికారులకు నిక్సన్ ఆదేశాలు

వాషింగ్టన్, జనవరి 18 (ఎ పి)

భారత పాకిస్తాన్‌ల యుద్ధం గురించి బయటపడినట్లుగా వి దా న సంబంధమైన చర్చలు వెల్లడి కాకుండా కట్టుదిట్టాలు చేయవలసినదని వైట్‌హౌస్ అధికారులను అమెరికా అధ్యక్షుడు నిక్సన్ ఆదేశించారు.

ఈవిధంగా మళ్ళీ చర్చలు వెల్లడి కాకుండా చూడడానికి జాగరూకతతో తీసుకుంటున్నట్లు అధికార ప్రతినిధి చెప్పారు.

భారత, పాకిస్తాన్ యుద్ధానికి సంబంధించి వైట్‌హౌస్‌లో జరిగిన చర్చల వివరాలను జాక్ అండర్సన్‌కు ఎవరు అందచేసారో తలిసినదా అని ప్రశ్నించగా, దానికి సమాధానం ఇవ్వడానికి సిద్ధంగా లేనని ఆయన చెప్పారు. అసలు బయటపడకుండా చూడాలంటే అదేవిధంగా బయటపడినదో తెలుసుకోవడం అవసరమని ఆయన అన్నారు.

కరీంనగర్ జిల్లాలో 7 స్థానాలకు స్వతంత్రపార్టీ పోటీ

కరీంనగర్, జనవరి 18

మార్చిలో జరగబోవు అసెంబ్లీ ఎన్నికలలో స్వతంత్రపార్టీ కరీంనగర్ జిల్లా నుండి మొత్తం 7 సీట్లకు పోటీ చేయతలంచినది. అందులో కరీంనగరం, జగిత్యాల్, బుగ్గారం, సిరిసిల్లా, నుస్రుల్లాపురం నియోజకవర్గములకు అభ్యర్థులను నిర్ణయించారు మందిని. మెట్‌పల్లి నియోజకవర్గాలకు కొద్దిరోజులలో అభ్యర్థుల నిర్ణయము జరుగుతుంది

మళూచి నిర్మూలనపై వ్యాసరచన పోటీ

హైదరాబాద్, జనవరి 18

జాతీయ మశూచి నిర్మూలన కార్యక్రమాన్ని ప్రోత్సహించ ఉద్దేశ్యంతో భారత ప్రభుత్వ ఆరోగ్యశాఖ డైరెక్టర్ జనరల్ అండర్ గ్రేడ్యుయేట్ స్థాయిలో నున్న విశ్వవిద్యాలయ విద్యార్థులకు అఖిల భారత స్థాయిపైన వ్యాసరచన పోటీ ఏర్పాటు చేస్తున్నారు. వ్యాసాలు, హిందీలోకాని, ఆంగ్లంలోకాని యుండవచ్చును. వ్యాసములు వ్రాయవలసిన అంశం "మశూచి నిర్మూలన విషయంలో స్త్రీల" పాత్ర వ్యాసరచన పోటీలో పాల్గొనదలచిన విద్యార్థులు వ్యాసాలను 1972 ఫిబ్రవరి, 29 లోగా న్యూఢిల్లీలోని హెల్త్ సర్వీస్ డైరెక్టరేట్ జనరల్‌లోని పబ్లిసిటీ ఆఫీసరుకు అందునట్లు పంపవలెను భారత దేశంలోని యూనివర్శిటీలు, కాలేజీలు, యితర విద్యాసంస్థలలోని అండర్ గ్రాడ్యుయేట్ యూనివర్శిటి విద్యార్థులు ఈ వ్యాసరచన పోటీలో పాల్గొన్నవచ్చు. ఒక్కొక్కరు ఒక వ్యాసాన్ని మాతమే పంపవలెను, వ్యాసం హిందీలోకాని, ఇంగ్లీషులోకాని 14 వందల పదాలకు మించకుండా వుండాలి. వ్యాసాన్ని కాగితములో ఒకవైపు మాతమే వ్రాయవలెను టైపు చేసినవిగాని లేక మంచిదస్తూరితో వ్రాసిగాని వ్యాసాలను పంపవచ్చు. వ్యాసంపైన అభ్యర్థులు తమ పూర్తి అడ్రసును వ్రాసి వాటికి సంబంధించిన ప్రిన్సిపాల్ లేక విద్యాసంస్థ అధినేత ద్వారా పంపవలెను. వ్యాసములు అర్హతలను బట్టి రూ. 400 రూ. 2.00, రూ. 100 రూ. 50 లు నగదు బహుమతులు ఇవ్వబడుతాయి.

జాతీయ పతాకాలు
ఈనెలలో మా అన్ని బ్రాంచీలలో
ఉచితంగా
కుట్టడం చేయబడును.
ఫోనిక్స్ (బ్యాట్)
ఎలక్ట్రిక్ టార్చ్ కరం
మీ సర్వీసుకు 24 బ్రాంచీలు గలవు.
(A. A.)

అడ్‌హాక్ కమిటి

ఆదివారం రోజున కరీంనగర్ జిల్లా స్వతంత్రపార్టీ కార్యకర్తలు అభిమానులు పానుగుంటివారు శ్రీ రమేశ్‌సాగర్ అధ్యక్షతన సమావేశమై కరీంనగర్ జిల్లా స్వతంత్రపార్టీ అడ్‌హాక్ కమిటి సభ్యులు ఎన్నుకున్నారు.

సి. రమేశ్‌సాగర్ అధ్యక్షులు, వి. కొండలరావు, జి. తిరుపతిరెడ్డి ఉపాధ్యక్షులు, ఎ రాజప్రభాకరరెడ్డి కార్యదర్శి, వి. తిరుమలరావు, అనంతసింగు సహాయ కార్యదర్శులు, వి. ప్రేమచంద్రరావు కోశాధికారి.

మెదక్‌లో రక్షణ నిధికి 18 లక్షలు వసూలు చేయాలని సంకల్పం

సంగారెడ్డి, జనవరి 18

మెదక్ జిల్లా రక్షణమండలి సమావేశం యిటీవల జిల్లాకలెక్టరు శ్రీ ఎస్. కేశులు అధ్యక్షతన జిల్లాపరిషత్ హాలులో జరిగింది. కలెక్టరు జాతీయ రక్షణనిధి వసూళ్ళను గురించి ప్రసంగిస్తూ జిల్లాలో 18 లక్షల రూపాయలు సేకరించడానికి లక్ష్యం నిర్ణయించినట్లు తెలిపారు. ప్రజాప్రతినిధులైన శాసన సభ్యులు, శాసన మండలి సభ్యులు, పంచాయతీ సమితుల అధ్యక్షులు, మునిసిపాలిటీల అధ్యక్షులు, ఇతర అధికారులు, అధికారులు సమాలోచనతో లక్ష్యం సాధించడము జరుగుతుందనే ఆశాభావం వెల్లడించారు.

జనవరి 26వ తేదీలోగా నిర్ణయించిన లక్ష్యాన్ని సాధించాలని సభ్యులందరిని కోరారు. జాతీ స్థాయిలోకూడా కమిటీలు ఏర్పాటుచేసి రక్షణనిధి సేకరణ కార్యక్రమాన్ని చురుకుగా కొనసాగించాలనికూడా ఆయన విజ్ఞప్తి చేసారు. జాతీయ రక్షణ నిధికి సభ్యులందరు ఒకనెల గౌరవ వేతనాన్ని యివ్వడానికి తీర్మానించారు. పారిశ్రామిక వేత్తలు, వ్యాపారస్తులు ఉదారంగా విరాళాలు ఇవ్వవలసిందని విజ్ఞప్తి చేశారు.

జిల్లాపరిషత్ అధ్యక్షులు శ్రీ పి నరసింహారెడ్డి వందన సమర్పణ చేశారు.

మధ్యప్రదేశ్ కాంగ్రెస్ అభ్యర్థుల జాబితా కేంద్రానికి సిఫార్సు

భోపాల్, జనవరి 18 (పి.టి.ఐ)

అసెంబ్లీ ఎన్నికలకు అభ్యర్థులను సిఫార్సు చేయడంలో ప్రస్తుత శాసనసభ్యులలో మూడవవంతు మందిని రిపీట్ చేయాలనే అఖిలభారత కాంగ్రెస్ కమిటి (ఎ ఐ సి. సి) ఆదేశాలను మధ్యప్రదేశ్ కాంగ్రెస్ ఎన్నికల సంఘం పాటించలేదు.

ఎన్నికల సంఘం ఎంపిక చేసిన అభ్యర్థుల జాబితాను పరిశీలించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం మధ్యప్రదేశ్ జాబితాను పరిశీలించేటప్పుడు మరి కొంతమంది పేర్లను తొలగించగలదని ఎడ్‌హాక్ సి.సి.సి అధ్యక్షులు శ్రీ తివారీ అన్నారు.

ప్రస్తుత శాసన సభ్యులు 192 మందిలోను 93 మంది పేర్లను మాత్రమే ఎన్నికల సంఘం సిఫార్సు చేయలేదు.

కాల్పుల విరమణను ఉల్లంఘించినట్లు ఇండియాపై ఆరోపణ

న్యూఢిల్లీ, జనవరి 19 (యు.ఎన్.ఐ.)

జనవరి 8వ తేదీ నుండి 10వ తేదీ మధ్య కాలంలో పశ్చిమ రంగంలో భారత దేశం కాల్పుల విరమణను ఉల్లంఘించినదని పాకిస్తాన్ రేడియో ఆరోపించినది.

సియాల్‌కోట్, జమ్మూ, కాశ్మీర్, రాజస్థాన్ రంగాలలో కాల్పుల విరమణను ఉల్లంఘించడంపై ఇండియాకు పాకిస్తాన్ అనేపణ తెలుపుతున్నదని కూడా పాక్ రేడియో పేర్కొన్నది.

తొగరపల్లిలో హరిజనులకు నివేశన స్థలాలు

హైదరాబాద్, జనవరి, 18

వటన్‌చెర్వు వందాయతీనమితి అధ్యక్షులు శ్రీ పి రామచంద్రారెడ్డి ఇటీవల తొగరపల్లిలో 61 హరిజన కుటుంబాలకు నివేశన స్థలాలు పట్టాలు పంపిణీ చేసారు. ఇక కట్టుకోడానికి అవసరమైన వనరులు కొనడానికిగాను హరిజనులకు ఆయన 6,100 రూపాయలు కూడా పంచిపెట్టారు

మంత్రి సుబ్బారాయుడు, స్పీకర్ వేమారెడ్డికి కాంగ్రెస్ టికెట్ దొరకకపోయే సూచన

అనంతపురం, జనవరి 18

అడ్‌హాక్ అనంతపురం జిల్లా కాంగ్రెస్ కమిటి 10 తేదీన జిల్లాకాంగ్రెస్ కమిటి ఆఫీసులో సమావేశమైంది. అడ్‌హాక్ కమిటిలో 29 మంది సభ్యులున్నారు. మంత్రులను, పార్లమెంటు, శాసన సభ్యులను కూడా సన్మానించుటకు పిలువవచ్చును కాని పోటీలను పార్టీ వుందని రాష్ట్రపార్టీ తరపున పరిశీలకుడుగా వచ్చిన శ్రీ జి వేదాంతరావు చెప్పారు.

శ్రీ వేదాంతరావు అనుచమావేశమునకు హాజరైన తన నివేదికమీకూడా రాష్ట్ర కమిటికి సమర్పించడం జరుగుతుందన్నారు. ఒక్కొక్క నియోజకవర్గానికి మూడు పేర్లను సూచించడం జరుగుతుందని, వెంకటపడిన వరాలను అరజైశాతం కటాయించడం అంటలోనే 15 శాతం స్త్రీలకు కేటాయించడం జరగాలని చూచన్నారు

స్త్రీల ప్రాతినిధ్యం పేరిట అభివృద్ధి పథాలనుంచి వచ్చిన స్త్రీలను ఎన్నికలు చేయడం సంభవమేనన్నారు. సాధ్యమైనంతవరకు వెనుకబడినవర్గాలకు సహాయం చేయగలమన్నారు.

జిల్లా కాంగ్రెస్ కమిటి చైర్మన్ శ్రీ హనుమంతప్ప పార్టీపైనంత వరకు వెనుకబడిన జాతులవారికి ప్రాతినిధ్యం యివ్వగలమన్నారు. 60 శాతం ప్రాతినిధ్యం రాష్ట్రం మొత్తంమీద చూచుకోవాలనే కాని జిల్లా జిల్లాకు చూచుకోకూడదని అన్నారు. బాలా కాలంగా వుంటున్న శాసన సభ్యులు మాదో వంతు విరమించుకొనే ప్రశ్న ఉత్పన్నమగుతున్నది అందులో బాలాకాలంగా శాసన సభ్యులుగా ఉంటున్న శ్రీ చల్లా సుబ్బారాయుడు ఇప్పుడుమంత్రిగా వున్నారు. స్పీకరు శ్రీ వేమారెడ్డి కూడా మూడుసార్లుగా శాసన సభ్యులుగా వుంటున్నారు. మాజీ మంత్రి శ్రీ జి.సి వెంకన్న కూడా మూడుసార్లనుండి శాసనసభ్యులుగా వుండినవారు. సభ్యులు బాలాగానే వున్నారని పరిశీలనం చూడాలని శ్రీ వేదాంతరావు అన్నారు

కాంగ్రెసుకమిటి సమావేశంరహస్యంగా జరిగినది సమావేశానికి మంత్రులు శ్రీ చల్లా సుబ్బారాయుడు, శ్రీమతి పద్మాజాన్సీరెడ్డి హాజరుకాలేదు. స్పీకరు శ్రీ కె వి. వేమారెడ్డికూడా హాజరుకాలేదు.

మాజీ మంత్రి శ్రీ జి. సి వెంకన్న కాంగ్రెసు కమిటి సభ్యులుకాదు కాబట్టి సమావేశమునకు హాజరు కాలేదు.

అగ్నిగుండాలలో రాగి, సీసం అపారంగా లభించే అవకాశం

కలకత్తా, జనవరి 18 (యు.ఎన్.ఐ)

ఆంధ్రలోని అగ్నిగుండాల ప్రాంతంలో సీసం, రాగి ఖనిజం లభించగలదని భూగర్భ పరిశోధకశాఖ జరిపిన సర్వేలో వెలడైనది రోజుకు వేయి టన్నుల సీసం, 400 టన్నుల రాగి తొవ్వున ఇరవైసంవత్సరాలవరకూ ఆ గనులలో ఖనిజం లభించగలదని ఆ శాఖవారు ప్రచురించిన ఒక పత్రంలో తెలిపారు.

'కృష్ణా జిల్లా గ్రామంలో ఇద్దరు హరిజనుల అపహరణ'

కమ్యూనిస్టు నాయకుల ఆరోపణ

హైదరాబాద్, జనవరి 18 (యు.ఎన్.ఐ)

కృష్ణా జిల్లా పవటపల్లి గ్రామంలో ఇద్దరు హరిజనులను ఈ నెల తొమ్మిదవ తేదీన గ్రామ సర్పంచ్ అపహరించినట్లు రాష్ట్ర కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ టి. సత్యనారాయణ వ్యవసాయ కార్మికుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ జి. ఎల మందారెడి ఒక సంయుక్త ప్రకటనలో తెలియజేశారు.

దొంగతనం నేరం మోపి ఈ ఇద్దరు హరిజనులను కొటారనీ వారి గృహాలను కూడా ధ్వంసం చేశారని వారు ఆరోపించారు.

ఒక వంక హరిజనుల అభివృద్ధికి కాంగ్రెస్‌పార్టి విశ్వాసాలు చేసున్నది. అయితే మరోవంక భూస్వాములు బలహీనవర్గాలపై అత్యాచారాలు జరుపుతున్నారని ఆయన అన్నారు.

మీకు నచ్చిన
అమృతాంజనం
ఇప్పుడు పొడుగాటి బాండ్
లేబిల్ అతికించబడిన
అట్టపెట్టెలో వస్తోంది

కత్తి చెయ్యలానికి వీలులేకుండా ఉండేందుకు ఇప్పుడు పెట్టెమీద పొడుగాటి బాండ్ లేబిల్‌ని అతికిస్తున్నాము. అట్టపెట్టెకి పూర్తి రక్షణ లభిస్తోంది కనుక సీసా మూతమీద అల్యూమినియం పాయిల్ ఇక ఉండదు.

అమృతాంజనం 10 మొదాలు కలిసినది. నొప్పులని, జలుబులని దప్పన, చల్లగా తగ్గిస్తుంది.

అమృతాంజన్ లిమిటెడ్
బొంబాయి - కలకత్తా - న్యూ ఢిల్లీ - హైదరాబాదు - బెంగళూరు.

AM 6931

బోనకాల్ గాంధీజీ కాలనీకి కలెక్టరు ప్రారంభోత్సవం

(ఆంధ్రభూమి విలేకరి)

కొత్తగూడెం, జనవరి 18

మధిర పంచాయతీ సమితిలోని బోనకాల్ గ్రామంలో గాంధీజీ గృహ నిర్మాణ సొసైటికి ఒక్కం జిల్లా కలెక్టరు శ్రీ ఆర్. పార్థసారథి జ్యోతి వెలిగించడం ద్వారా గత సోమవారంనాడు ప్రారంభోత్సవం చేశారు. బోనకాల్ సహకార సొసైటివారు సభ్యులకు కలెక్టరు 35 వేల రూపాయలు ఋణానందజేశారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేయబడిన సమావేశంలో కలెక్టరు శ్రీ పార్థసారథి ప్రసంగిస్తూ మధిర పంచాయతీ సమితి గ్రామాలన్నిటికి మంచినీటి సౌకర్యం, విద్యాసౌకర్యాలు ఏర్పడగలదని ప్రకటించారు. బోనకాల్‌లో ఒక హరిజన బోనస్ కేంద్ర ఏర్పాటు కాగలదని ఆయనతెలియజేశారు

అంతకు ముందు జిల్లాకలెక్టరు నిర్మాణంలో ఉన్న రోడ్డువని కార్యక్రమాన్ని, డి. యన్. టి. కాలనీని పరిశీలించారు. అదే గ్రామంలో ఒక బంజారా కాలనీ నిర్మించుటకు శ్రీ పార్థసారథి ఒకపథకం మంజూరు చేశారు. ఈపథకం క్రింద ఒక్కొక్క గృహానికి 400 రూపాయలచొప్పున కలెక్టర్ నిధులను మంజూరు గావించారు. బోనకాల్ గ్రామ పంచాయతీ సర్పంచ్‌తో అపరేటివ్ సొసైటి సభ్యులు దేశరకుల పనికిగాను 700 రూపాయలు కలెక్టరుకు సమర్పించారు. మాజీ శాసన సభ్యులు శ్రీ లొట్టకంద సత్యనారాయణరావు 116 రూపాయలు రక్షణనిధి కవ దానికిగాను ప్రకటించారు. గ్రామస్థులు తమకు తోచిన దానిని రక్షణనిధికి ఉదారంగా మివ్వవలసిందిగా ఈ సందర్భంగా శ్రీ సత్యనారాయణరావు కోరారు. కలెక్టరు శ్రీ పార్థసారథి చేపడుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలగూర్చి శ్రీ లొట్టకంటి ప్రసంగించారు

బోనకాల్ ఫ్రెండ్స్ అసోసియేషన్‌వారు ఈ సందర్భంగా రక్షణనిధికి 116 రూపాయలు కలెక్టరుకుఅందజేశారు. బోనకాల్‌లో నిర్మింపబడిన బంజారా కాలనీ మార్చి మాసాంతం వరకు పూర్తి కాగలదని, గాంధీజీ గృహ కాలనీకి రెండు ఎకరాలు భూమి యివ్వడం కూడా జరగగలదని కలెక్టరు అన్నారు

ఆ తరువాత శ్రీ పార్థసారథి దుర్గిళ నివారణాకింద మధిరలో చేపడుతున్న రహదారి మార్గాల నిర్మాణ కార్యక్రమాన్ని పరిశీలించారు. క్రిష్టాపురం, కామినాథం, ముప్పికుంట్ల గ్రామాలలో నిర్మాణంలోనున్న రోడ్డు పనులనుకూడా ఆయన సందర్శించారు కామినాథం, ముప్పికుంట్ల రాయనపేట గ్రామ హరిజనవాడలను జిల్లాకలెక్టరు సందర్శించారు. రాయనపేట గ్రామంలో కలెక్టరు శ్రీ పార్థసారథి హరిజనులకు పట్టాలను ప్రదానం గావించారు.

నగరంలో అదనంగా వెయ్యి టెలిఫోన్ కనెక్షన్లు మంజూరు

హైదరాబాద్, జనవరి 18

హైదరాబాద్, సికిందరాబాద్ జంట నగరాలలో టెలిఫోన్ సౌకర్యం కోసం దరఖాస్తు పెట్టుకొని వేచిఉన్న వారిలో సుమారు వెయ్యి మందికి ఇటువంటి సౌకర్యం కల్పించడం జరుగుతున్నదని నగరంలోని టెలిఫోన్ జిల్లా మేనేజరు ఒక పత్రికా ప్రకటనలో వెలడిచేశారు. గౌలిగూడలోని ఎక్స్‌చేంజి కార్యాలయంలో 500 లైన్లు, సికిందరాబాద్ ఎక్స్‌చేంజి కార్యాలయంలో 200 లైన్లు, సైఫాబాద్ కార్యాలయంలో 100 లైన్లు, చుట్టుపక్కల ఉన్న ఎక్స్‌చేంజి కార్యాలయాలతో మిగతా 200 లైను అదనంగా నిర్మించడంవల్ల ఇలా టెలిఫోన్ సౌకర్యాలు విస్తరింపచేయడానికి అవకాశం కలిగింది.

పారిశ్రామిక వివాదం

హైదరాబాద్, జనవరి 18

పాడ్డుటూరులోని ఆంధ్ర కాటన్ మిల్స్ యజమానులకు, అందులో పని చేసే జనరల్ కార్మికుల శ్రీ పి. ఈశ్వరరెడ్డికి మధ్య ఏర్పడిన పారిశ్రామిక వివాదాన్ని తీర్చునిమిత్తం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గుంటూరులోని కార్మిక వ్యాయ స్థానానికి విచారించింది.

జపాన్ సంగీత, నాట్య కళాకారుల బృందం ఢిల్లీకి రాక

న్యూఢిల్లీ, జనవరి 18

జపాన్‌కు చెందిన 85 మంది సంగీత, నాట్య కళాకారులు భారత దేశంలో రెండు వారాలపాటు పర్యటిస్తూ జరిపే నిమిత్తం ఆదివారంనాడు టోక్యోనుంచి ఢిల్లీవచ్చారు ఈ కళాకారుల బృందానికి జపాన్ మాజీ రాయబారి, టోక్యోలోని జపాన్, భారత దేశాల స్నేహపూర్వక సంఘం ఉపాధ్యక్షులు అయిన శ్రీసైజిరోయోషిజావా నాయకత్వం వహిస్తారు. ఈ కళాకారులు న్యూఢిల్లీ, మద్రాసు, కొచ్చిన్, బొంబాయి నగరాలు సందర్శిస్తారు. ఉభయదేశాల సాంస్కృతిక పరస్పర వినిమయ కార్యక్రమాలు ఇప్పటికంటె ఎక్కువగా రూపొందించి అమలు పరచడానికి గల అవకాశాలను గురించి వీరు పరిశీలిస్తారు.

బంగ్లాదేశ్‌కు బర్మా బియ్యం

ఢాకా, జనవరి 18 (పి.టి.ఐ)

వస్తు మార్పిడి పద్ధతిపై బంగ్లాదేశ్‌కు బియ్యం సరఫరా చేయడానికి బర్మా సూత్రప్రాయంగా అంగీకారం తెలిపినదని సివిల్ సప్లయ్స్‌మంత్రి శ్రీ ఫణిభూషణ్ మజుందార్ ప్రకటించారు.

వైద్యశాస్త్రమే ఆరోగ్యం
ధ్రాక్షారస్
స్పెషల్‌తో



ఉత్తమ రేడియోలు పాల్గొనండి!
ఎంచుకొనుటకు
3 అద్భుతమైన
రేడియోలు...



రెమ్‌కో రేడియోలు
స్పష్టమైన శబ్దమునకు సాటి లేనివి

రేడియో & ఎలెక్ట్రికల్స్
మాన్యుఫాక్చరింగ్ కంపెనీ లి.
ప్రైమర్ రోడ్, బెంగళూరు. 26.
REMCO
మైసూర్, మద్రాసు, తమిళనాడు, కేరళ మరియు పాండిచెరికి డిస్ట్రిబ్యూటర్లు.
హెగెడె అండ్ కంపెనీ
గుడ్ మార్కెట్, పెంపెయోలు లోపల్, బెంగుళూరు-2.
31, ఆనరోపండ్ మాన్షన్,
35, మౌంట్ రోడ్,
మద్రాసు-2

AM 6932



త్రేన్తుతం నగరంలో జరుగుతున్న కబడ్డీ జాతీయ ఛాంపియన్‌షిప్ పోటీలలో హైదరాబాద్ స్కూల్ జట్టు కెప్టెన్ తుషార్ వైద్య, కేరళ క్రీడా కారిణిని పట్టుకొన్న దృశ్యం. పై చిత్రం, తమిళనాడు, పశ్చిమ బెంగాల్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో ఒక దృశ్యం. క్రిందిచిత్రం.

క్రీడాభూమి

రైల్వే అంతర్ మండలం టెన్నిస్ పోటీలలో విజయవాడకు లీడ్

హైదరాబాద్, జనవరి 18 (పి.టి.ఐ)

దక్షిణ మధ్యరైల్వే సోర్ట్స్‌కంట్రోల్ ఆధ్వర్యాన ఇక్కడ జరుగుతున్న ఎమ్. టి. లీ లోలింగ్‌షీల్డు అంతర్‌మండలం టెన్నిస్ ఛాంపియన్‌షిప్ పోటీలలో విజయవాడ డివిజన్‌జట్టు విజయం సాధించి ఛాంపియన్‌షిప్‌ను గెలుచుకున్నది. విజయవాడ డివిజన్‌జట్టు హెడ్‌క్వార్టర్స్ జట్టును ఫైనల్స్‌లో ఓడించింది. విజయవాడ డివిజన్ తరఫున లోగడ కూడా దీనిని గెలుచుకున్నది.

* * *

కబడ్డీ జాతీయ పోటీలు :

'ఏ' గ్రూపులో రైల్వేజట్టు ఆధిక్యత

హైదరాబాద్, జనవరి 18 (పి.టి.ఐ)

ఇక్కడ జరుగుతున్న జాతీయ కబడ్డీ ఛాంపియన్‌షిప్ 'ఏ' గ్రూపులో హిమాచల్‌ప్రదేశ్ జట్టును ఓడించి ఆరు పాయింట్లు సాధించి రైల్వే జట్టు ఆధిక్యతను సంపాదించింది. మరొక మ్యాచ్‌లో గుజరాత్, కేరళను ఓడించింది. 'బి' గ్రూపులో ఉత్తర ప్రదేశ్‌పై మహారాష్ట్ర, రాజస్థాన్‌పై మధ్యప్రదేశ్ విజయం సాధించి ఆరు పాయింట్లు సంపాదించి ఆధిక్యతలో ఉన్నాయి

మహిళల 'ఏ' గ్రూప్ మ్యాచ్‌లలో కేరళ జట్టుపై మహారాష్ట్ర జట్టు విజయం సాధించింది.

ఉదయం జరిగిన పురుషుల కబడ్డీ పోటీల ఫలితాలు:

కేరళపై హిమాచల్‌ప్రదేశ్, హర్యానాపై గుజరాత్, సెంట్రల్ సెక్రటేరియట్‌పై పశ్చిమ బెంగాల్ ఉత్తర ప్రదేశ్‌పై తమిళనాడు జట్టు గెలిచాయి.

సాయంత్రం పోటీల ఫలితాలు.

రాజస్థాన్‌పై మధ్యప్రదేశ్ ఢిల్లీపై మైసూర్, సెంట్రల్ సెక్రటేరియట్‌పై ఆంధ్ర, హిమాచల్ ప్రదేశ్‌పై మహారాష్ట్ర హైదరాబాద్‌పై పశ్చిమ బెంగాల్ గెలుపొందాయి.

మహిళల పోటీలో తమిళనాడు పశ్చిమ బెంగాల్‌లమధ్య పోటీ డా కొల్హాపూర్‌పై విదర్భ, కేరళపై హైదరాబాద్ జట్లు గెలుపొందాయి. సాయంత్రం జరిగిన మరి రెండు పోటీలలో విదర్భపై మహారాష్ట్ర హైదరాబాద్‌పై మధ్యప్రదేశ్ జట్లు విజయం సాధించాయి.

గవర్నర్ బహుమతిప్రదానం

కబడ్డీ పోటీలలో విజేతలకు ఈ నెల 20వ తేదీన అల్‌బహదూర్ స్టేడియంలో జరిగే సభలో రాష్ట్ర గవర్నర్ శ్రీ బండూభాయి దేశాయి బహుమతి ప్రదానం చేస్తారు.

రోవర్స్‌కప్ ఫుట్‌బాల్ పోటీలో గోవాపై మోహన్‌బగన్ గెలుపు

బొంబాయి, జనవరి 18 (యు ఎన్ ఐ)

ఇక్కడ జరుగుతున్న రోవర్స్‌కప్ ఫుట్‌బాల్ టోర్నమెంట్‌లో తంకబాకు చెందిన మోహన్‌బగన్‌జట్టు ఎక్స్‌ట్రా సమయంలో మరొక గోల్‌చేసి గోవాకు చెందిన సెహగాంకర్ జట్టును ఓడించింది.

మొదట ఈరెండుజట్లుచెరిరెండు గోల్స్ చేసాయి అయితే ఎక్స్‌ట్రా సమయంలో మోహన్‌బగన్‌జట్టు అతిశక్తంమీద ఒక గోల్ సాధించారు.

సిందియా గోల్డ్‌కప్ హాకి పోటీలో సిఖ్ రిజిమెంట్ ఫైనల్స్ చేరిక

గ్వాలియర్ జనవరి 18 (యు.ఎన్.ఐ)

సిందియా గోల్డ్ కప్ హాకి టోర్నమెంట్‌లో ఆర్మీమెడికల్ కార్ప్స్ జట్టును సెడించి మీరట్‌కు చెందిన సిఖ్ రిజిమెంట్ ఓంటర్ ఫైనల్స్‌కు చేరుకున్నది.

ఇంటర్ యూనివర్సిటీ క్రికెట్ పోటీలో పాటియాల జట్టు ఫైనల్స్ చేరిక

ఉదయపూర్, జనవరి 18 (యుఎన్ఐ)

ఇక్కడ జరుగుతున్న ఆలిండియా అంతర్ మండలం విశ్వవిద్యాలయం క్రికెట్ ఛాంపియన్‌షిప్ పోటీలో దక్షిణ మండలం ఛాంపియన్‌షిప్ విజేతలు మద్రాసు జట్టును ఓడించి ఉత్తర మండలం ఛాంపియన్‌షిప్ విజేతలు పాటియాలాకు చెందిన పంజాబు విశ్వవిద్యాలయ జట్టు ఫైనల్స్ చేరుకున్నది.

సి. ఐ. ఎ. పత్రాలు

(1వ పేజీ తరువాయి)

హామీలను కూడా సి. ఐ. ఎ. నివేదికలు ఉదహరించాయి.

పశ్చిమ పాకిస్తాన్‌పై భారీ యుద్ధాన్ని ఇండియా దాడిచేయనున్నదని సి ఐ.ఎ కు అనేక వార్తలు వచ్చాయనీ, బతే పశ్చిమ పాకిస్తాన్‌ను విచ్ఛిన్నం చేయడానికి ఇండియా నిర్ణయించుకున్న దనడానికి ఖచ్చితమైన ఆధారాలు ఏమీ లేవని ఆండర్సన్ పేర్కొన్నారు.

పశ్చిమ రంగంలో భారీయుద్ధాన్ని ఇండియా దాడిచేస్తుందనే వార్తలను అమెరికా విదేశాంగ శాఖ 'రక్షణశాఖ కూడా, పూర్తిగా విశ్వసించలేదనీ బతే ప్రెసిడెంట్ నిక్సన్ తాలూకు విదేశాంగ విధాన "జార్" అన దగిన హెన్రీ కిసింజర్‌మట్టుకు పాకిస్తాన్ అంతమైపోతున్నదే భ్రాంతిచెందాడనీ ఆండర్సన్ పేర్కొన్నారు.

యుద్ధార్థ విషయాలను వక్రంగాచిత్రించడానికి సి ఐ.ఎ. రహస్యాలను "వైట్‌హౌస్" ఉపయోగించుకున్నదనిఆయనవిమర్శించారు.

పశ్చిమ పాకిస్తాన్‌ను శ్రీమతి గాంధీ విచ్ఛిన్నం చేయకుండా ఉండేటందుకు గాను ప్రెసిడెంట్ నిక్సన్ బెదరించినట్టువర్తికా రచయిత జోసెఫ్ అల్సాప్ వెల్లడించారు.

తాడో పేడో తేల్చుకొంటామని నిక్సన్ బెదరించాడనీ, అందువల్లనే సోవియట్ ఉప విదేశాంగమంత్రి కుజ్నెట్సోవ్ ఢిల్లీకి వచ్చి, పశ్చిమ పాకిస్తాన్ జోలికి పోవద్దని శ్రీమతి ఇందిరాగాంధీకి సలహా ఇచ్చారనీ అల్సాప్ వ్రాశారు.

కుజ్నెట్సోవ్ ఢిల్లీ పర్యటనకు సంబంధించిన సి. ఐ. ఎ. రహస్య వర్తాలలో "అల్లి మేటమ్" ప్రస్తావన లేదని ఆండర్సన్ వ్రాశారు.

పాలెం వేంకటేశ్వర దేవాలయంలో బ్రహ్మోత్సవాలు

పాలెం, జనవరి 18

మహబూబ్‌నగర్ జిల్లా నాగర్‌కర్నూల్ తాలూకా పాలెం గ్రామంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో ఈ నెల 17 నుండి 25వ తేదీవరకు తొమ్మిదిరోజుల పాటు స్వామివారి బ్రహ్మోత్సవములు జరుగుతాయి ఈ సందర్భంగా 19వ తేదీన పూజాకార్యక్రమములు రాత్రి 9 గంటల నుండి శ్రీ జి. రామిరెడ్డి భాగవతార్ "సుభద్రా పరిణయం" హరికథా కాలక్షేపము, ఉదయం సాయంత్రం అటల పోటీలు, 20వతేదీ సాయంత్రం 5-30 గంటలకు శ్రీ కంతకుంట వెంకటేశ్వర్లు (పుట్టి) నాదస్వరకచేరి, రాత్రి 9 గంటలకు శ్రీ అల్లాబక్స్ బృందం(అనంతపురం) వారి "నత్యహరిశ్చంద్ర" అను పౌరాణిక నాటక ఉచిత ప్రదర్శన 21వతేదీ రాత్రి 9 గంటలకు శ్రీ అల్లాబక్స్ బృందంవారి "బాలనాగమ్మ" అను జానపద ఉచిత నాటక ప్రదర్శన, 22వ తేదీ సాయంత్రం 4 గంటలకు అటల పోటీల విజేతలకు శ్రీ కె జనార్దనరెడ్డి అధ్యక్షతన బహుమతి ప్రదానం, రాత్రి 9 గంటలకు శ్రీ స్వామి వారి రథోత్సవము; 23వతేదీ ఉదయం 9 నుండి 2 గంటలవరకు శ్రీ వేంకటేశ్వర ప్రాచ్య కళాశాల ఆధ్వర్యాన వాదరంజన వాగ్దేవతా సంబార వైజయంతికావాగ్దాది నైపుణ్య మహోత్సవములు రాత్రి 7 గంటలకు విజేతలకు బహుమతి ప్రదానం, రాత్రి 9 గంటలకు శ్రీ పోరుమంచి వెంకటాచలం భాగవతార్ "భక్తకబీర్" హరికథా కాలక్షేపం; 24వతేదీ రాత్రి 9 గంటలకు హరికథ, 25వతేదీ మధ్యాహ్నం 12 గంటలకు పుష్పయాగము, రాత్రి 9 గంటలకు హరికథ మొదలైన కార్యక్రమాలతోపాటు ప్రతినిత్యము స్వామివారికి సహస్రనామ, తులసీ, కుంకుమార్చనలు జరుగుతాయనీ, భక్తులు ఉత్సవ కార్యక్రమాలలో పాల్గొనాలనీ దేవస్థాన ధర్మకర్తృత్వ సంఘం వారు ప్రకటించారు.

వ్యవసాయ రంగానికి ఘోరీఎత్తున సహాయం తర్కూరా వసరం

ప్రపంచ దేశాలకు బంగ్లాదేశ్ మంత్రి విజ్ఞప్తి

ఢాకా జనవరి 18 (పి.టి.ఐ,యు ఎన్ ఐ)

బంగ్లాదేశ్‌లో వ్యవసాయకార్యకలాపాల పునరుద్ధరణకోసం ప్రపంచ దేశాలనుండి భారీఎత్తున సహాయానికై వ్యవసాయ శాఖ మంత్రి షేక్ అబ్దుల్ అజీజ్ నిన్న విజ్ఞప్తి చేశారు

సహాయంకోసం ఐక్యరాజ్యసమితిని, అంతర్జాతీయ సంస్థలను ప్రభుత్వం యిదివరకే కోరిందనికూడా ఆయన విలేకరులతో చెప్పారు.

బంగ్లాదేశ్ విజ్ఞప్తిని పురస్కరించుకొని సహాయం చేయడానికి భారతదేశం, మరి పెక్కు దేశాలు సమ్మతించాయని అజీజ్ తెలిపారు.

పొలాలను దున్నడం ప్రారంభించడానికై అధమపక్షం మూడులక్షల ఎద్దులు తక్షణం కావాలనీ, పాకిస్తానీ సైన్యం విస్తృత సంఖ్యలో పశువులను చంపివేసిందని ఆయన చెప్పారు

పంపుసెట్లు పనిచేయడానికి డీసెల్ ఆయిల్‌తోసహా విదేశాలనుండి సహాయం అందకపోతే బంగ్లాదేశ్‌లో వ్యవసాయ తృణతీవ్ర విషమం కలుగుతుందనిఆయన ఆందోళన వెలిబుచ్చారు.

పాకిస్తానీ సైనికులు జారీ పడవలను, పాలదుల ఇళ్ళను ధ్వంసం చేసిన మత్స్యపరిశ్రమకూడా పూర్తిగా దెబ్బతిన్నదని వ్యవసాయశాఖమంత్రి తెలిపారు.

ఈ నెల 24న నగరంలో 'మేళా'

హైదరాబాద్, జనవరి 18

ఈ నెల 24న అబిడ్స్‌లోని సెయింట్ జార్జ్ గార్మర్ స్కూలు ఆవరణలో జరిగే 'మేళా'కు పోలీస్ కమిషనర్ శ్రీ అబ్దుస్ సలాంఖాన్ ప్రారంభోత్సవం చేస్తారు.

హైదరాబాదు యూత్ క్లబ్ ఏర్పాటు చేసే ఈ మేళాకు వసూలయ్యే ఈ మొత్తాన్ని రక్షణ నిధికి అందజేస్తారు.

నిక్సన్ విధానాల పస తెల్పివేసిన యుద్ధం

వాషింగ్టన్, జనవరి 18 (రాయిటర్)

ఉపఖండంవల్ల నిక్సన్ అనుసరించిన విధానాల "ఆయువుపట్టుకేదెబ్బ తగిలినదనీ, ఆ విధానం ఎంతటి లోపభూయిష్ఠమైనదో భారత పాక్ యుద్ధంతో స్పష్టమైనదని ఎడ్వర్డ్ కెన్నెడీ నిశితంగా విమర్శించారు.

వాషింగ్టన్ ప్రెస్‌క్లబ్‌లో నిన్న ప్రసంగిస్తూ ఆయన పై విధంగా విమర్శించారు.

వియత్నామ్ విషయంలో అనుసరించిన విధానం ఎంతగా విఫలమైనదో, ఉపఖండం విషయంలో కూడా అంతగా వివరమైనదని కెన్నెడీ నిశితంగా విమర్శించారు.

బైనాదట్ల అనుసరించిన నూతన విధానం అమెరికాలో ప్రశంసలను అందుకోవడము చూసి, ఆవిధానానుసరణకు తోడ్పడిన పాకిస్తాన్ దుంపవడి ఉన్నాయనే భావముతో వాస్తవాలను గమనించలేక బంగ్లాదేశ్‌లో ఆధిపత్యం నెలల తరబడి సాగించిన కిరాతకచర్యలనూ, మృత్యుబాధనుండి తప్పించుకోవడానికి లక్షలాదిమంది ప్రజలు వలస రావడంతో ఇండియాపై పడిన భారాన్ని నిక్సన్ ప్రభుత్వం చూడ విధాత రించినదని కెన్నెడీ అన్నారు.

ఎంత ఓర్మి ప్రదర్శించినా ప్రయోజనం లేనంతగా కవ్వించేవరికి ఇండియా తిప్పి కొట్టడంలో అమెరికా తన వైఖరి ప్రకటించినది. ఆ సందర్భంలో ఇండియా దేనంపూర్తమైన బాధ్యతని నిక్సన్ ప్రభుత్వం నిందించి పాకిస్తాన్‌కుమాత్రం ఎట్టిబాధ్యత లేదనే వైఖరి తీసుకున్నదని ఆయన అన్నారు

కేవలం నిరంకుశం, దమనకాండతో అధికారం సాగించే కొద్దిమంది వక్షాన నిలబడాలా లేక స్వాతంత్ర్యమూ గౌరవ జీవనమూకోరే లక్షలాది ప్రజలపట్ల విశ్వాసం ప్రకటించాలా అనేదేఇప్పుడు అమెరికా ప్రజలముందు నిల్చిన ప్రశ్న అని ఆయన అన్నారు.

బైనాతో సంబంధాలకోసమని పాకిస్తాన్ అవసరమైతే ఇజ్రాయిల్ మనుగడకు ప్రమాదం వాటిలినా అరబ్ రాజ్యాలనుండి చమురు సరఫరాయే అవసరమైతే, రష్యాకు వ్యతిరేకంగా గ్రీస్ అవసరమైతే, శిథిలాగ్ర నుకల ఏర్పాటుకు పోర్చుగల్ అవసరమైతే స్వీయ ప్రయోజనాల రక్షణకు దక్షిణ అమెరికా రాజ్యాలలో నియంతలే అవసరమైతే, రోడీషియానుండి క్రోమ్, దక్షిణాఫ్రికానుండి చక్కెరే అవసరమైతే, బెల్జియం, ఉత్తర, ఐర్లాండ్‌లలో సాగుతున్న హింసాకాండవల్ల మోసం చాలిస్తే, ఇక ప్రపంచ ప్రజాభిప్రాయాన్ని అర్థంచేసుకోవడమనేదే లేదని ఆయన అన్నారు. అమెరికా అధ్యాలను విరకాలిలువనూ నేడు నిశాత నిస్తున్నారని కెన్నెడీ విమర్శించారు.

650 మంది మినహా పాక్ యుద్ధఖైదీలు భారతదేశానికి తరలింపు

ఢాకా జనవరి 18 (యు ఎన్. ఐ)

ఆరు వందల ఏబదిమంది మినహా పాకిస్తాన్ యుద్ధ ఖైదీ లందరిని ఢాకా నుండి భారత దేశానికి తరలించారని ఇక్కడ విశ్వసనీయంగా తెలియ వచ్చింది.

ఢాకాలో ఉన్న పాక్ యుద్ధ ఖైదీలలో ఐదు వందల మంది గాయపడిన వారున్నారు. మిగతా 150 మంది యుద్ధ ఖైదీలను స్థానిక ఆస్పత్రులలో పని చేయిస్తున్నారు.

భారతసైన్యానికి ముక్తిబాహినికి లొంగిపోయిన 93 వేల మంది పాకిస్తాన్ రెగ్యులర్ సైనికులు, సైనిక శిక్షణ పొందిన సిబ్బందిలో 38 వేల మందిని కొన్నాళ్ల క్రితం పరకు ఢాకాలోనే ఉంచారు.

బంగ్లాదేశ్‌లోని మిగతా ప్రాంతాలనుండి పాక్ యుద్ధ ఖైదీలను భారత దేశానికి తరలించడం దాదాపు పూర్తి అయింది.

తూర్పు బెంగాల్ మాజీ గవర్నర్ ఆయన మంత్రి మండలి సభ్యులు మాజీ ప్రధాన కార్యదర్శి ముజిబర్ రహమాన్ బంగ్లాదేశ్ ప్రభుత్వం నిర్బంధంలో ఉన్నారు వారిని యుద్ధ ఖైదీలుగా విచారించుతారు.

డాక్టర్ ఎ.ఎం. మాలిక్, మిగతావారి మీద తగు నేరారోపణలు చేస్తారు. నిర్దిష్టమైన నేరారోపణలుంటే వక్షంలో పాకిస్తాన్ యుద్ధఖైదీలను ఎవరినైనా బంగ్లాదేశ్ ప్రభుత్వానికి అప్పగించడానికి భారత ప్రభుత్వానికి అంగీకరించింది

ఇప్పటివరకు బంగ్లాదేశ్‌నుండి 30 వేల మంది భారత సైనికులను ఉపసంహరించారు.

ప్రధాని ముజీబ్ ఢాకా కంటోన్మెంటు సందర్శన

బంగ్లాదేశ్ ప్రధాని షేక్‌ముజిబుర్‌రహమాన్ నేటి ఉదయం ఢాకా కంటోన్మెంటును సందర్శించారు. యుద్ధఖైదీలతో మాట్లాడి వారి యోగక్షేమాలను తెలుసుకున్నారు.

బంగ్లాదేశ్ ప్రధాని కంటోన్మెంటును దర్శించడం ఇదే మొదటిసారి ముజీబ్ వెంట భారత సైనికఅధికారి మేజర్‌జనరల్ సర్కార్ వెళ్ళారు. దాదాపు గంట సేపు ఢాకాకంటోన్మెంటులో ముజీబుర్ రహమాన్ గడిపారు.

రాష్ట్రంలో మార్క్సిస్టుల పక్షాన నంబూద్రిపాద్ ఎన్నికల ప్రచారం

హైదరాబాద్, జనవరి 18 (యు ఎన్ ఐ.)

వచ్చే ఎన్నికల సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లో మార్క్సిస్టు అభ్యర్థుల పక్షాన శ్రీ ఇ.ఎమ్.ఎస్. నంబూద్రిపాద్ ప్రచారం చేస్తారు ఫిబ్రవరిలో నాలుగు రోజులపాటు ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించగలనని శ్రీ నంబూద్రిపాద్ ఇక్కడ విమానాశ్రయంలో పత్రికా ప్రతినిధులకు చెప్పారు.

ఎన్నికల ప్రణాళిక

(1వ పేజీ తరువాయి)

జీవనం సాగించడానికి అవసరమైన పూర్తి సహాయం అందచేయడం అల్పసంఖ్యాక వర్గాలకు ఇచ్చిన హామీలను తూ. చ. తప్పకుండా అమలు చేయడం, సంఘంలోని బలహీన వర్గాలవట్ల శత్రు వివక్షతనిరోధించడం పట్టణ ఆస్తులపై పరిమితి విధింపు, 1975 నాటికి 11 సంవత్సరాలలోపు వయస్సుగల వారందరికీ విద్యా సౌకర్యం 1980 నాటికి 14 సంవత్సరాలలోపు వయస్సుగల వారందరికీ విద్యాసౌకర్యంకల్పించడం-నిరుద్యోగ సమస్యా పరిష్కారానికిగాను గ్రామాలు, భూముల అభివృద్ధికి సమగ్ర పథకం అమలు చేయడం ఉత్తరాన గంగానదినుండి దక్షిణాన కావేరీ వరకు నదులన్నిటినీ కలిపి నీటి గ్రిడ్ ఏర్పాటు చేయడం-యీ పథకంలో ప్రధానాంశాలు.

ఉప సంఘం తయారు చేసిన పార్టీ ఎన్నికల ప్రణాళికను కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శులు శ్రీ చంద్రజిత్ యాదవ్ శ్రీ శంకర దయాళ్ శర్మ వేరు వేరుగా గోష్ఠిలో విడుదల చేసారు.

ప్రణాళికా మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం, ఉక్కు గనుల శాఖా మంత్రి శ్రీ కుమార మంగళం, విద్యా మంత్రి శ్రీ సిద్ధార్థ శంకరరే యీ కమిటీలో సభ్యులు.

టెండర్ నోటీసు

గ్రామీణ పరిశ్రమల ప్రాజెక్టు, నల్గొండ.

పురోభివృద్ధి చెందిన పరికరాల సరఫరాకు టెండరు

దిగువ తెల్పిన చేతివరికరాల సరఫరాకు బార్యతగల కంపెనీల నుండి డూప్లికేట్‌లో సీల్డు టెండర్లు డిప్యూటీ డైరెక్టర్ కార్యాలయం (గ్రామీణ పరిశ్రమలు) నల్గొండవారికి 4-2-72 తేదీ సాయంత్రం 2-00 గంటల లోపు అందజేయవలెను.

(1) బ్లోవర్స్ 300 ఎస్ఎమ్ (12") (ఎస్ అండ్ బి టైప్)	100
(2) క్రామ్ప్స్ 1.83 మీటర్స్ (6') (రెనికో బ్రాండ్)	100
(3) క్రామ్ప్స్ 1.22 మీటర్స్ (4') (రెనికో బ్రాండ్)	100
(4) చేతి రంపములు .92 మీటర్స్ (3') (రైల్ బ్రాండ్)	50
(5) చేతి రంపములు .61 మీటర్స్ (2') (రైల్ బ్రాండ్)	50
(6) చేతి రంపములు .31 మీటర్స్ (1') (రైల్ బ్రాండ్)	50

సరఫరా చేయవలసివున్న పరికరాల నమూనా ఖరీదు మొత్తం రు: 12,600/-

పరికరాల సరఫరాచేయవలసిన గడువు: 28-2-72.

టెండర్ ఫారాలు డిప్యూటీ డైరెక్టర్ (గ్రామీణ పరిశ్రమలు) నల్గొండ నుండి రు: 3/- రొక్కం లేదా మనియార్డరుద్వారా (మూడు రూపాయలు) చెల్లించి 27-1-72 తేదీలోపు పొందవచ్చును. ఈ పైకం వాపసు యివ్వరు

టెండరు అదేరోజు 4-2-72 మధ్యాహ్నం 3-30కు టెండరుదార్లు లేదా వారి ప్రతినిధులు హాజరయ్యేవారి సమక్షంలో తెరువబడును.

జాయింట్ డైరెక్టర్

(D.I.P.R. 1043)

తుమ్మ వర్గీయులకు కాంగ్రెస్ టికెట్టు ఇవ్వాలని అభ్యర్థన

రాష్ట్రంలోని ఇరువది ఒక్క జిల్లాల నుండి జిల్లాకు ఒకరిచొప్పున తుమ్మకులం అభ్యర్థులకు కాంగ్రెస్ టికెట్టుపై పోటీచేయడానికై ఎంపిక చేయాలని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అడ్హాక్ కమిటి అధ్యక్షునికి ప్రదేశ్ ఎన్నికల కమిటికి ఒక మెమొరాండాన్ని అందజేశారు

హైదరాబాద్ తుమ్మసంఘం అందచేసిన ఈ మెమొరాండంలో బలహీనవర్గాలను పోత్సహించాలనే లక్ష్యంతోందజిల్లాకు ఒకరిచొప్పున అయినా తుమ్మకులముకు కాంగ్రెస్ టికెట్ ఇవ్వాలని ఈసందర్భంగా ఇద్దరిపేర్లనుకూడా సూచించారు. వారు లింగయ్యగూడెం నారాయణ, దర్గ పాండురంగం పెంటప్ప. వీరు వెనుకబడినవర్గాల సముద్ధరణకు పెక్కువిధాల కృషిచేశారని ఈ మెమొరాండంలో తెలిపారు. అనంతపురం, చిత్తూరు, హైదరాబాద్, మహబూబ్‌నగరం, మెదక్, కరీంనగరం, కర్నూలు వరంగల్ జిల్లాలలో ఈ వర్గంవారు తగు సంఖ్యలో ఉన్నారనికూడా దీనిలో పేర్కొన్నారు.

కీరపండరి క్షేత్రం యాత్రా మహోత్సవం

మచిలీపట్నం, జనవరి 18

మచిలీపట్నం సమీపానగల చిలకలపూడిలోని కీరపండరి క్షేత్రం ఈ నెల 26 నుండి 31 వరకు మాఘబద్ధ పూర్ణిమ యాత్రా మహోత్సవం జరుగుతుంది.

ఈ నెల 26న సమ్మదిలోన అర్చనలు, హోమాలు జరిపి శివలింగానికి సమ్మద స్థాపన చేస్తారు. ఆ తర్వాత పరుగునా విష్ణేశ్వర, వేంకటేశ్వర, పాండురంగ రుక్మిణి, సత్యనారాయణస్వామి పూజలు జరుగుతాయి.

హైదరాబాద్ అల్విన్ మెటల్ వర్క్స్ లిమిటెడ్

ప్రకటన

కంపెనీకి 1971-72 సంవత్సరానికి కాస్ట్ ఆడిటర్ నియామకమునకు కంపెనీ రిజిష్టర్డ్ కార్యాలయంలో శుక్రవారం 28-1-72 తేదీ ఉదయం 11.30కు నిర్వహించుట కాయిదాచేసిన వార్షిక సర్వసభ్య సమావేశంలో దిగువతెల్పిన తీర్మానం చర్చించుటకు కంపెనీబాటాదారునుండి తన అభిప్రాయాన్ని తెల్పుతూ మరొక ప్రత్యేక నోటీసు కంపెనీకి వచ్చియున్నది

"రజిస్టరర్‌కు సంబంధించియున్న కంపెనీ నిర్వహించిన కాస్ట్ ఎకౌంట్సఆడిట్ నిర్వహణకు రు 6000/- తీతం (ఆరువేల రూపాయలు) మరియు అన్ని ఇతర చిలరఖర్చు లయారంగా 30-4-72తో అంతమయ్యే సంవత్సరానికి కంపెనీల 1956 చట్టం 233 బి సెక్షన్ ప్రకారం శ్రీ ఏ ఎస్. రాజగోపాల్, చార్టర్డ్ ఎకౌంటెంట్ అప్ మెనర్స్, నటరాజ అయ్యర్ అండ్ కంపెనీ వారిని ఇందుమూలమున కాస్ట్‌ఆడిటర్‌గా నియమించబడినవారని తీర్మానింపనైనది.

హైదరాబాద్ అల్విన్‌మెటల్‌వర్క్సులిమిటెడ్

ఎస్. వైద్యనాథన్

కార్యదర్శి

హైదరాబాద్,
14-1-1972

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

వరిశ్రమల శాఖ

పారిశ్రామికవేత్తలకు గమనిక

ఆలస్యం కాకముందే మీ ఋణాల క్లెయిమ్ చేయండి:

1-1-69 తేదీ తర్వాత ఏర్పాటయిన పారిశ్రామిక యూనిట్లకు ఋణాలు అందిస్తాయి.

మరుసు 200 అర్హత సర్టిఫికెట్లు అవ్వబడి యివ్వబడినవి.

ఇవ్వబడిన అర్హతాసర్టిఫికెట్ల వద్దతులైన ఋణాలకు మీకు క్లెయిమ్స్ చేసే పాదాన్యత లేనియెడల ఇప్పుడు 30-1-72 తేదీలోపు చేయండి. దరఖాస్తులు సంబంధించిన జిల్లా వాణిజ్య, పరిశ్రమల అసిస్టెంట్ డైరెక్టర్‌కు పంపండి.

ఎస్. లూథర్

డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్

హైదరాబాద్.

(DIPR-1097)

పురపాలక సంఘ కార్యాలయము తువనగిరి

ప్రకటన

ఇందు మూలమున తువనగిరి పట్టణ సమస్త ప్రజలకు తెలియ పర్చదమేమనగా, తేది: 1-1-1972నుండి ఆహార కల్తి నిరోధకచట్టము 1954 డైరెక్టరు మెడికల్ మరియు పబ్లిక్ హెల్త్ సర్వీసెస్‌గారిలెటర్ నెం. D. Dils 163074/SIB/71 dt. 28-12-71 ప్రకారము తువనగిరి పురపాలక సంఘ పరిధి (Municipal Limits) లో అమలులోకి రాబడినది.

కమీషనర్

పురపాలక సంఘము, తువనగిరి

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఏగ్రోఇండస్ట్రీస్‌కార్పొరేషన్ లిమిటెడ్

10-2-8 ఏ. సి గార్డ్స్ ఖైరతాబాద్ మంజిల్ హైదరాబాద్—4

ప్రకటన

ట్రాక్టర్ (డిస్ట్రిబ్యూషన్ అండ్ సేల్) కంట్రోల్ 1971 ఉత్తర్వు నిబంధనల ప్రకారం, హైదరాబాద్ ఏ. సి. ఎస్. ఏగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ లిమిటెడ్‌లో రిజిష్టరయిన వారందరు కంపెనీ పేరులో 1000/-లకు తక్కువ లేకుండా బాకట్టు చేసినట్టి వారి పేర పోస్టాఫీసులో తాము పెట్టుబడి డిపాజిట్ ఎకౌంటు ప్రారంభించినట్లు సాక్ష్యాధారంగా పోస్టాఫీసు పాసింగ్ పాస్‌బుక్ తెరువవలసిందిగా తెల్పబడియదమైనది. బాకాతెరచి, పాస్‌బుక్ వంపించుటకు అవకు తేదీ: 28-1-72 రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారందరు యీ విషయాన్ని దృష్టిలో వుంచుకుని పాస్‌బుక్‌లన్నీ 29-1-72 తేదీలోపుగా తప్పనిసరిగా పంపవలెను. తమ పాత మిత డిపాజిట్ రు: 1,100/-ల పాస్‌బుక్ అందిన తదువరి కార్పొరేషన్‌లో వున్న డిపాజిట్ తిరిగి చెల్లిస్తారని కూడా తెల్పనైనది. లేనియెడల వారి రిజిస్ట్రేషన్లు రద్దు పరుచ బడును

చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్

హైదరాబాద్: 7-1-72

(Gemini)

తల నొప్పా? అనాసిన్

నొప్పి నివారణకు మేలైనది. ఎందువలనంటే అది బలీయమైనది మరియు సురక్షితమైనది.

జలుబు మరియు ఫ్లూ వలన కలుగు నొప్పులకు, తలనొప్పి, నడుం నొప్పి, కండరాల నొప్పులకు మరియు పంటి నొప్పికి బాగా పనిచేస్తుంది.

అనాసిన్

భారతదేశపు ఎక్కువ అమ్మబడుతున్న నొప్పి నివారిణి

Regd. User of TM: Geoffrey Manners & Co. Ltd.

A-43A

ప్రజాదృక్పథం మారిన దృష్ట్యా బంగ్లాదేశ్‌లో ఎన్నికల ఆవశ్యకత

నేషనల్ అవామీ పార్టీ ఉపాధ్యక్షుడు మొహియుద్దీన్ అహ్మద్ సూచన

న్యూఢిల్లీ, జనవరి 18 (యు.ఎన్.ఐ)

విమోచన పోరాటం అనంతరం నెలకొన్న దృక్పథంలో గణనీయమైన మార్పువచ్చిన దృష్ట్యా బంగ్లాదేశ్‌లో కొత్తగా ఎన్నికలు అవసరమైనవి అవసరమని ఏర్పడినదని నేషనల్ అవామీ పార్టీ ఉపాధ్యక్షుడు మొహియుద్దీన్ అహ్మద్ నేడ సూచించారు.

ఎన్నికలు జరిగేవరకు అవామీలీగ్ ప్రభుత్వానికి పూర్తి సహకారం అందిస్తామని ఆయన అన్నారు.

విమోచనకు పూర్వం బంగ్లాదేశ్ పాకిస్తాన్‌లో అంతర్భాగంగా సామ్రాజ్యవాదుల ఆధిపత్యంలోనున్న 'సిటో' 'సెంటో' కూటముల పరిధిలో ఉన్నదని, అయితే విమోచనపోరాటంవల్ల, బంగ్లాదేశ్‌లు అతర్జాతీయ రంగంలో కొత్త మిత్రులతోడుతుండగా సోవియట్ దేశాలు వారికి అందజేసిన మద్దతువల్ల జాతీయ దృక్పథంలో ఎంతో మార్పువచ్చినదని అహ్మద్ యు. ఎన్. ఐ. విలేకరితో మాట్లాడుతూ అన్నారు.

ఏలాగ తమ కార్యక్రమాలను, భావాలను పూర్తిగా వ్యక్తీకరించే అవకాశం కల్పించే విధానం దేశంలో కొత్తగా ఎన్నికలు జరగాలని ఆయన పేర్కొన్నారు.

"నవమ నౌకాదళం మాత్రమేకాదు, అమెరికా నౌకాదళాలన్నీ కలిసినా మమ్మల్ని లొంగదీయలేవు. పేదరికాన్ని నిర్మూలించి స్వాతంత్ర్యం సంపాదించుకున్నాం. దానిని పరిరక్షించుకొనే దిశగా పురోగతి సాధించాలి" అని అహ్మద్ అన్నారు.

కైరోలో జరిగిన ఆసియా ఆఫ్రికా దేశాల సమావేశానికి హాజరై ఢాకాకు తిరిగి వెళుతూ అహ్మద్ ఢిల్లీలో ఆగారు.

బంగ్లాదేశ్ స్వతంత్ర రాజ్యంగా రూపొందిన దన సత్యాన్ని కైరో సమావేశంలో అనేక దేశాల ప్రతినిధివర్గాలు గుర్తించాయని ఆయన పేర్కొన్నారు.

సూడాన్, లిబియాల ప్రతినిధివర్గాలు బంగ్లాదేశ్‌కు వ్యతిరేకంగా అనుసరించిన వైఖరిపట్ల అయిన విచారం వెలిబుచ్చారు.

అమీన్‌పై విచారణకు సూచన

ప్రస్తుతం పాక్ ఉపాధ్యక్షుడుగా ఉన్న బెంగాలీ జాతీయుడు నూరుల్ అమీన్ పాక్ అక్రమదారులతో విలాసాలు అయినందుకు అయినపై విచారణ జరపాలని అహ్మద్ సూచించారు.

జనగామ హిందీ ప్రేమీ మండలి కార్యవర్గం

జనగామ, జనవరి 18

జనగామ హిందీ ప్రేమీ మండలి నూతన కార్యవర్గానికి ఈ క్రింద వారు ఎన్నికైనారు

డాక్టరు ఎస్.ఎస్. రామారావు (అధ్యక్షుడు) శ్రీయుతులు రాగి సన్మంతులు, చందా యాదగిరి (ఉపాధ్యక్షులు) టి. లక్ష్మీనరసింహారావు కోశాధికారి) గొరిపెడి రామకృష్ణ రావు (కార్యదర్శులు) వెంకన్న (సహాయ కార్యదర్శి) కె. లక్ష్మీనరసింహం, ఎం. నారాయణ, పి. వెంకటరత్నం, మారం లక్ష్మీనారాయణ, డాక్టరు ఎం. వెంకటేశ్వర్లు, శేషాల నర్సయ్య, వై. హనుమంతరావు, ఎం. శ్రీహరి, శ్రీమతి ఎస్. కమల (కార్యవర్గ సభ్యులు). కె. లక్ష్మీనరసింహం కె. వి. సుబ్బారావు, వి. విద్యాసాగర్‌రావు (దక్షిణ భారతహిందీ ప్రచార సభ (ఆంధ్ర) ప్రతినిధులు).

రక్షణనిధికి వివిధ సంస్థల విరాళం

(ఆంధ్రభూమి విలేకరి)

కరీంనగర్, జనవరి 18

కరీంనగర్ డివిజనల్ పౌరసరఫరాల అధికారి రక్షణనిధికై 4,071 రూపాయలు వసూలు చేసారు

తన కార్యాలయసిబ్బంది ఒకరోజు వేతన సం. 1471 రూపాయలుకాగా మిగతా 2600 రూపాయలను పౌరసరఫరాల శాఖ కంట్రోల్ రూంలో సేకరించారు.

కరీంనగర్ జిల్లా వరిపత్తుసిబ్బంది తమ ఒకరోజు వేతనం మొత్తం 789 రూపాయలను రక్షణనిధికి సమర్పించారు

కరీంనగర్ మున్సిపాలిటీ

కరీంనగర్ మున్సిపాలిటీ అధ్యక్షుడు, కౌన్సిలర్లు, సిబ్బంది వర్కర్లుకలసి రక్షణ నిధికి 1381 రూపాయలు అందజేసారు.

4వ తరగతి సిబ్బంది

హుజూర్‌నగర్, కోదాడలలోని సినాలుగవ తరగతి సిబ్బంది తమ ఒకరోజు వేతనం మొత్తం 716 రూపాయలను భారతీయ రక్షణ నిధికి పంపించారు

సికిందరాబాదు ఆర్యసమాజం

సికిందరాబాదులోని ఆర్యసమాజంవారు రక్షణనిధికి 188 రూపాయలు పంపించారు.

వ్యాపారసరళి

ఉస్మాన్‌గంజ్ ధరలు

మెసర్స్ కె జయప్రకాశ్‌రామ్ అండ్ కంపెనీ

18-1-72

తల్లకొన్నలు	110-00	120-00
పత్తి	86-00	88.00
పత్తి	82-00	85-00
పసుపు	180-00	195-00
కందులు	126-00	130-00
ఎర్రకందులుదిన్నవి	110-00	116-00
పెసలు	150-00	155-00
మినుములు	180-00	186-00
శనగలు	109-00	115-00
ఉలవలు	64-00	66.00
బెలము	105-00	140 00
నల్లలు	76-00	78-00
తైదలు	78-00	78-00
మక్కలొన్నలు	78-00	78-00
మిర్చి	280-00	325-00
రింతపండు	65-00	160-00
ఎలిగడ్డ	90-00	120-00
తల్లిగడ్డ	56-00	72-00
గోదమలు	118-00	130-00
పసుపులు	108-00	110-00
నువ్వులు	240-00	330-00
ఆముదాలు	124-00	126-00
ఇలాతి పలకలు పెద్దవి	190-00	200.00
పెద్ద కందివప్పు	180-00	181-00
దిన్న కందివప్పు	166-00	170-00
పసుపు వప్పు	256-00	256-00
పెసర వప్పు	202-00	207.00
శనగ వప్పు	180-00	182-00
పరిశనగవప్పు	210-00	220.00
ధనియాలు	180-00	165-00
ఇలాతికాయ	128-00	130-00
పొతపొంబరులు	155.00	170.00
కొత్త పొంబరులు	120-00	125-00

రేపు నగరానికి అహోబిల పీఠాధిపతుల ఆగమనం

హైదరాబాద్, జనవరి 18

శ్రీ అహోబిల పరకాలకు చెందిన 44వ పీఠాధిపతులు శ్రీశ్రీవణ శ్రీ వేదాంత దేశిక యతీంద్ర మహాదేశిక స్వాములవారు ఈనెల 20వ తేదీనాడు తొండాయినుండి తిరుగు ప్రయాణమై హైదరాబాదీ నగరానికి వేంచేస్తున్నారు.

షోరాపూర్‌నుండి సోమవారం 20వ తేదీన బయలుదేరి జహీరాబాద్, సదాశివపేట మార్గంగా అదేరోజు సాయంత్రం 7 గంటలకు కూకట్‌పల్లి చేరుకుంటారు. అక్కడ నుండి అమీర్‌పేట, పంజాగుట్ట, నల్లకుంట, హిమాయత్‌నగర్ మార్గంగా ఆంధ్రయువతి మండలికి చేరుకొని నేరుగా వేలాదిమంది భక్తులతో కూడి స్వామివారిని ఎదుర్కొని ఊరేగింపుగా విద్యానగర్, అంబర్‌పేట రోడ్డు మార్గంగా తూర్పునలకుంటకు తీసుకు లు తోడ్కొని వెళతారు.

తూర్పునలకుంటలో శ్రీ స్వాములవారు 20వ తేదీసాయంత్రం 8 గంటలనుండి 4 రోజులపాటు బసచేసి ఉంటారనీ, తరువాత నాలుగురోజులు అహోబిల లక్ష్మీ నృసింహస్వాములను, శ్రీ వేదాంతదేశిక స్వాములవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదములు స్వీకరింపవలసినదిగా ఆహ్వాన సంఘాధ్యక్షుడు శ్రీ వి.పి. రామచంద్రాచార్యులు పత్రికా ప్రకటనలో విజ్ఞప్తి చేసారు.

కొత్తకొండ వీరభద్ర స్వామి జాతర

(ఆంధ్రభూమి విలేకరి)

హుజూరాబాద్, జనవరి 18

హుజూరాబాద్ తాలూకా కొత్తకొండ గ్రామంలోని వీరభద్రస్వామి జాతరమహోత్సవాలు మకర సంక్రాంతిరోజు ప్రారంభమయినవి.

హుజూరాబాదు, హన్మకొండ, సిద్దిపేటనుండి ఆర్. టి. సి. వారు ప్రత్యేక బస్సులను నడిపారు. యాత్రికుల సౌకర్యార్థమై దేవస్థానంవారు నీరు అందించడం నడుపాయాలను కల్పించారు.

దాదాపు 80 వేల మంది యాత్రికులు స్వామివారి దర్శనం చేసుకున్నారు.

తిరుదేవరపల్లి నరసింహారావు ఏర్పాటు చేసిన వ్యవసాయ పరిజ్ఞాన యాత్రికులను విశేషంగా ఆకర్షించినది.

కరీంనగర్ నియంత్రణ పాముఖ్యతను వివరిస్తూ కరీంనగర్ జిల్లాకుటుంబ నియంత్రణ శాఖవారు ఒక ప్రదర్శనశాలనుకూడా ఏర్పాటు చేసారు.

తెలుగు సంవత్సరాదివరకు స్వామివారికి అర్చనలు జరుపడానికై యాత్రికులు వచ్చి పోతూనే ఉంటారు

రైలు ప్రమాదాలకు ప్రధాన కారణం మానవ లోపాలే

1970-71 సంవత్సర నివేదికలో వెల్లడి

న్యూఢిల్లీ, జనవరి 18 (యు.ఎన్.ఐ)

రైల్వే ప్రమాదాలకు ప్రధానంగా కారణం మానవ లోపమేనని రైల్వే భద్రతా కమిషన్ తెలిపారు

1970-71లో జరిగిన రైలు ప్రమాదాలకు అరువది శాతం రన్నను నడిపే లేక రైళ్ళ సిగ్నలింగ్ లేక పెయింటెనెన్స్ సిబ్బంది లోపమేనని ఆయన తమ నివేదికలో తెలియజేశారు అంతకు పూర్వం ఏడు సంవత్సరాలలో జరిగిన రైలు ప్రమాదాలలో 67.1 శాతానికి కారణం మానవ లోపాలేనని.

1968లోను ఆ తర్వాత 1969లోను ప్రభుత్వం రెండు కమిటీలను రైలు ప్రమాదాలపై దర్యాప్తులేసి వాని నివారణోపాయాలను సూచించమని కోరింది

1970-71 సంవత్సరంలో జరిగిన రైలు ప్రమాదాలలో తీవ్రమైన వాటి వివరాలను ఒక తరువాత వరికటిలో చేస్తే అంతకు పూర్వపు ఏడు సంవత్సరాలలో జరిగిన వాటికన్నా స్వల్పమేనని స్పష్టపడుతున్నది 1970-71 సంవత్సరపు రైలు ప్రమాదాలలో మరణించిన, గాయపడిన వారిసంఖ్య కూడ స్వల్పమే

1970-71లో జరిగిన రైలు ప్రమాదాలలో 94 మంది మాత్రమే చనిపోయారు. తరువాత ఏడు సంవత్సరాల కాలంలో రైలు ప్రమాదాలలో చనిపోయిన వారి సంఖ్య సగటున సాలుకు 137. ఆ ఏడు సంవత్సరాలలో సగటున సాలుకు రైలు ప్రమాదాలలో 446 మంది గాయపడగా 1970-71 లో 408 మాత్రమే గాయపడినారు

1970-71లో రైళ్ళలో తీవ్రమైన ఇరవై ప్రమాదాలు జరిగాయి గడచిన ఏడు సంవత్సరాలలో జరిగిన తీవ్ర ప్రమాదాల సగటు సంఖ్య సాలుకు 18 మాత్రమే. వ్యస్తర

గణబాహినికి ముజీబ్ ఆదేశం

ఢాకా, జనవరి 17 (పి.టి.ఐ)

"గణబాహినీ" స్వాతంత్ర్యోద్యమకాలం లందరూ తమవద్దనున్న ఆయుధాలను, మందుగుండును ఎదిరోజుల లోపల అప్పగించాలని బంగ్లాదేశ్ ప్రధాని షేక్ ముజీబుర్ రహమాన్ నేడు ఆదేశించారు

ఆ ఆర్థిక పరిధగిర అయుధాలున్నా అక్రమంగా దగ్గర పెట్టుకోరేకంగా అయుధాలు కలిగిఉన్నట్టు పత్రికలు పరిశీలి చిత్రీకరిస్తున్నట్టు ప్రభుత్వం పరిశీలిస్తోంది. ప్రకటనలో హెచ్చరించారు

బంగ్లాదేశ్‌లోని ఆఫ్ఘన్ జాతీయులకు భారత దేశంలో పునరావాసం

ఢాకా, జనవరి 18 (యు ఎన్ ఐ)

బంగ్లాదేశ్‌లో ఉన్నదాదాపు 550 మంది ఆఫ్ఘన్ జాతీయులకు త్వరలో భారత దేశంలో పునరావాసం కలిగిస్తారు

ఆఫ్ఘన్ ప్రభుత్వ ప్రతినిధి ఢాకా పర్యటనలో ఢాకా కాన్సులేట్‌లో దరఖాస్తు పెట్టారు.

సిక్కిమ్ ప్రతినిధివర్గం కలకత్తా రాక

న్యూఢిల్లీ, జనవరి 18

సిక్కిమ్‌పాలక వ్యవస్థాపకులమండలికి చెందిన కొందరు సభ్యులతోడుకూడిన ఒక ప్రతినిధివర్గం మనదేశంలో రెండులక్షల పాటు పర్యటనజరిపే నిమిత్తం సోమవారం గాంగ్‌టాక్‌నుంచి కలకత్తాకువచ్చినది భారత ప్రభుత్వవిద్యా యవన సేవాసమన్వయాల మంత్రిత్వశాఖ ఆహ్వానంపై పిలువబడిన దేశపర్యాటక ప్రతినిధివర్గసభ్యులతోడుకూడి ఢిల్లీ, ఇతర ఇతర నగరాలకు కూడా వచ్చి

అస్సాంలో చమురుశుద్ధి కర్మాగారానికి నేడే ప్రధాని శంకుస్థాపన

న్యూఢిల్లీ, జనవరి 18 (యు. ఎన్. ఐ)

అస్సాంలో బంగాయిగామ్‌వద్ద కొత్తగా నిర్మించే చమురు శుద్ధి కర్మాగారానికి పెట్రోలియమ్‌కెమికల్స్ ఫ్యాక్టరీకి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ రేపు శంకుస్థాపన చేస్తారు. అస్సామ్ రాష్ట్రంలో యిది రెండవ చమురుశుద్ధి కర్మాగారం. గౌహతిలో చమురుశుద్ధి కర్మాగారం పని ప్రారంభించి పది సంవత్సరాలు గడిచాయి

ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ బంగాయిగామ్‌వద్ద నిర్మించే చమురుశుద్ధి కర్మాగారం నాలుగేళ్ళకు పూర్తికాగలదని భావిస్తున్నారు. చమురుశుద్ధి కర్మాగారం నిర్మాణానికి 74 లక్షల రూపాయల విదేశీ మారకంతో సహా 14 కోట్ల 60 లక్షల రూపాయలు వ్యయంకాగలదని అంచనా ఈ కర్మాగారం ఉత్పాదకశక్తి పదిలక్షల టన్నులు.

బంగాయిగామ్ చమురు శుద్ధి కర్మాగారంలో ప్రధానంగా సాఫ్ లైట్ డీజెల్ ఆయిల్, కిరసనాయిల్, ఇంధనం మొదలైనవి ఉత్పత్తి చేస్తారు.

కేంద్ర పెట్రోలియం రసాయన పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ పి. సి. సేథీ యిందుకుగాను ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్‌ను, పెట్రోకెమికల్స్ కార్పొరేషన్‌ను అభినందించారు సందేశాలు పంపారు

బంగాయిగామ్‌వద్ద పెట్రో కెమికల్స్ ఫ్యాక్టరీ స్థాపనకు 66 కోట్ల రూపాయలకు పైగా వ్యయం కాగలదని అంచనా.

రాష్ట్రంలో జొన్న పంట విస్తీర్ణం తగ్గుదల

హైదరాబాద్, జనవరి 18

ఆంధ్రప్రదేశ్‌లో 1971 సెప్టెంబరు అఖరునాటికి 10,98,000 హెక్టార్లభూమిలో జొన్నపంట వేశారు గత సంవత్సరం ఇదేకాలంలో 11,77,600 హెక్టార్లలో ఈ పంట వేశారు. గత సంవత్సరం కన్నా ఈ యేడు పంట విస్తీర్ణంలో 7 శాతం తగ్గుదల ఏర్పడింది

రాష్ట్రంలో జొన్న రెండవ ముఖ్యమైన పంట. వరి తర్వాత యిదే ఎక్కువగా పండించబడుతున్నది. ఈ పంట ప్రధానంగా పశుదాణాకైనది. ఖరీఫ్, రాబీ రెండు పంటకాలాలలో ఈ పంటవేయబడుతున్నది జూన్-జూలైలలో ఖరీఫ్ పంట, సెప్టెంబరు అక్టోబరులలో రాబీపంట వేయబడుతుంది.

రాష్ట్రంలో అన్నిజిల్లాలలో యీ పంట వేస్తారు. అయితే ఆంధ్ర ప్రాంతంలో గుంటూరు, ఖమ్మం, కర్నూలు, అనంతపురం, కడప జిల్లాలలోను, తెలంగాణా ప్రాంతంలో ఖమ్మం మినహా అన్ని జిల్లాలలోను, ప్రధానంగా యీ పంట వేస్తారు కృష్ణ, గుంటూరు జిల్లాలలో ముఖ్యంగా రాబీపంట కాలంలో జొన్న వేసారు అయితే యీ సంవత్సరం వర్షాభావంవల్ల కృష్ణా జిల్లాలో వరిసేద్యం బదులుగా జొన్న వేశారని సెప్టెంబరులో పడే వర్షాలవల్ల యీ పంటసేద్యానికి ప్రయోజనం కలుగుతుంది.

ఈజిప్టు మంత్రివర్గ పునర్నిర్మాణం

కైరో, జనవరి 18 (యు.ఎన్.ఐ)

ఈజిప్ట్ నూతన ప్రధాని అజీజ్ సిద్కీకి మంత్రివర్గ లో 17 మంది కొత్త మంత్రులను నియమించినట్టు అధికారికంగా ప్రకటించారు. ఈ మార్పులవల్ల రెండు ప్రధానమైన శాఖలకు మాత్రం కొత్తవారువచ్చారు.

ఉప ప్రధాని విదేశాంగమంత్రిగా ఉన్న మహమ్మద్ రియాద్‌స్థానే, మాస్కోలో రాయబారిగా ఉన్న మహమ్మద్ గాలిబ్‌ను నియమించారు మరో ఉప ప్రధాని వ్యవసాయ మంత్రి సయీద్ మారీ అబద్ సోలిన్ను యూనియన్ ప్రధాన కార్యదర్శి అయ్యారు

సిద్కీ మంత్రివర్గంలో ఇద్దరు ఉప ప్రధానులు 28మంది మంత్రులు ఉంటారు.

ఈ మార్పులను గతరాత్రి ప్రకటించారు.

21న నగరంలో నల్లగొండ ప్రజాసమితి కార్యకర్తల సమావేశం

హైదరాబాద్, జనవరి 17

నల్లగొండ జిల్లాలోని వివిధ గ్రామాలకు చెందిన పదానవితి కార్యకర్తలు ప్రత్యేక తెలంగాణా అభిమానుల సమావేశం హైదరాబాద్ విద్యానగర్‌లో నెం.1-9-080/2 నంబరుగల ఇంటిలోతేదీన 21వ తేదీన మధ్యాహ్నం రెండున్నర గంటలకు జరుగుతుందని శ్రీ బి. ఎస్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు

నల్లగొండజిల్లా కాంగ్రెస్ పార్టీలోనుండి రాష్ట్రవిభజనకు ఎన్నికలలో పోటీచేయదలచుకున్నవారు తెలంగాణా ఉద్యమంలో ప్రముఖపాత్ర నిర్వహించిన కార్యకర్తల, అభిమానులు హాజరుకావలసిందని ఈ ప్రకటనలో విజ్ఞప్తి చేసారు ఈ ప్రకటనపై శ్రీ బి. ఎస్ రెడ్డితోపాటు శ్రీయుతులు కె. రంగారెడ్డి, ఎస్. నరసింహా రెడ్డి, పి. ఎస్. రెడ్డి, పి. ఎల్. రెడ్డి సంతకాలు చేసారు

నగరంలో ప్రత్తి అభివృద్ధి వ్యవహారాల మండలి సమావేశం

బొంబాయి, జనవరి 18

ప్రత్తి అభివృద్ధి వ్యవహారాల భారతీయ మండలి అష్టమ సమావేశం ఈ నెల 20వ తేదీన హైదరాబాదులోని నూనె గింజల అభివృద్ధి వ్యవహారాల డైరెక్టరు కార్యాలయంలో జరుగుతుంది ఈ సమావేశానికి ఈ మండలి అధ్యక్షులు హర్యానా రాష్ట్రంలో ప్రతిపంట వండించే జాలో ప్రముఖులు అయిన కెప్టెన్ రంజిత్‌సింగ్ అధ్యక్షత వహిస్తారు

ఈ సమావేశానికి కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ మంత్రిత్వశాఖ కార్యదర్శి శ్రీ డి. పి. సింగ్, అదనపు కార్యదర్శి శ్రీ ఎస్ జి మజుందార్, వ్యవసాయ కమిషనర్ డాక్టర్ ఎ ఎస్ కీమా, ఇతర ఉన్నతోద్యోగులు, వివిధ రాష్ట్రాల వ్యవసాయ శాఖ డైరెక్టర్లు, ప్రతి పంట కు సంబంధించిన శాస్త్రవేత్తలు హాజరవుతారు

1971-72లో వివిధ ప్రతిపంట అభివృద్ధి పథకాలలో సాధించిన ప్రగతిని ఈ మండలి సమీక్షించి, 1972-78లో అమలు జరగవలసిన అభివృద్ధి పథకాల గురించి చర్చిస్తుంది ఇటీవల భారత ప్రభుత్వం మంజూరు చేసిన జిల్లాస్థాయి కార్యక్రమం గురించి ఈ సమావేశంలో వివరంగా చర్చించడం జరుగుతుంది ప్రతి ఉత్పత్తిని పెంచడం కోసం ఈ జిల్లాస్థాయి కార్యక్రమాన్ని మంజూరు చేయడం జరిగింది

ముజీబ్ విడుదలకు భుట్టో ప్రజామోదం సాధించిన పద్ధతి

న్యూఢిల్లీ, జనవరి 18 (యు.ఎన్ ఐ)

బంగ్లాదేశ్‌ను స్వతంత్ర దేశంగా ప్రకటించినప్పటినుండి ముజీబ్‌పై యావాజ్ఞాన ప్రభుత్వం తెప్పలేసినంత ఉధృతంగా దుష్ప్రచారం సాగించడమేగాక, యుద్ధనేరం ఆయనను విడుదల చేసేందుకు ప్రజల మద్దతు పొందడానికి భుట్టో తన చాకచక్యంతో అనేక యుక్తులు ప్రయోగించవలసి వచ్చింది.

ఈ నెల 8వ తేదీన భుట్టో కరాచీలో ఒక పార్కులో మాటాడుతూ ముజీబ్ విడుదల గురించి తొలిసారిగా ప్రజలకు తెలియజేసారు.

అయితే ఈ ప్రతిపాదనను ప్రజలకు తెలియజేసేందుకు భుట్టో ఎన్నో రకాలుగా యుక్తులు ప్రయోగించినట్టు గార్డియన్ పత్రిక విలేకరి మార్టిన్ వాల్కాట్ తెలియజేసారు

భుట్టో ఉరులో ప్రసంగిస్తూ సుమారు గంటసేపు పైగా చలోక్తులతో పేషకులను మంత్రి తెనుకొనడానికి యత్నించారు యుద్ధఖైదీల భవితవ్యం గురించి వారి హక్కులు ఇచ్చారు పెట్టుబడి దారులను విమర్శించారు సమ్మె చేస్తున్న కార్మికులను పనికి హాజరు కావలసిందిగా కోరారు ఇవన్నీ అయిన తరువాత సమ్మదిగా అయన ముజీబ్ విడుదల గురించి ప్రస్తావించారు అని గార్డియన్ విలేకరి తెలిపారు

అసు డిసెంబర్ 27న షేక్ ముజీబును తొలిసారిగా కలుసుకున్నానని, "నేను స్వాతంత్ర్యుడినేనా?" అని ముజీబ్ అడుగుతున్నట్టు ప్రజలకు తెలియజేసారు

"మీరు స్వతంత్రులే" అని తాను ముజీబుకు సమాధానం చెప్పినట్టు భుట్టో ప్రజలకు తెలియజేసారు

"మీరు నాకు కొంత వ్యవధి ఇస్తే నేను ప్రజలతో ఈ విషయం గురించి సంప్రదిస్తాను. ఎందుకంటే వారి సమ్మతి లేకుండా నేను వివిధమైన నిర్ణయాలు తీసుకోవడం లేదు" అని తాను ముజీబుకు చెప్పినట్టు భుట్టో ఈ సమావేశంలో ప్రజలకు తెలియజేసారు

నేటి తరం కుర్రవాళ్ళు ఎక్కువ కలిగిన వారని ఆయనను అడ్డంపెట్టుకుని తాను పేరు సాగించ వచ్చునని కొందరు అన్నారని భుట్టో పేర్కొన్నారు

'మనం పేరాశ ఎందుకు పెంచాలి' అని కూడా కొందరు అంటున్నారని వారితో తాను పేర్కొన్నానని భుట్టో ప్రజలకు తెలియజేసారు.

ముజీబ్‌ను అడ పెట్టుకుని తాను పేరాశ సాగించదలచుకోలేదని చెప్పుతూ "మీరు నాతో ఏకీభవిస్తారా?" అని భుట్టో ప్రజలను ప్రశ్నించారు

దీనికై ప్రజలు "అవును" అని సమాధానమిచ్చారు.

ప్రజల సమాధానం విన్న తరువాత భుట్టో ఇలా అన్నారు

"మీకు ఈ ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మీరు నాకు అండగా నిలబడినందుకు ఎంతో ఋణపడి ఉన్నాను"

భుట్టో పార్టీలో ప్రత్యర్థి వర్గం నాయకునిపై హత్యాయత్నం

కరాచీ, జనవరి 18 (పి.టి.ఐ)

పాకిస్తాన్ జాతీయ అసెంబ్లీ సభ్యుడు, పాకిస్తాన్ పీపుల్స్ పార్టీ "అభివృద్ధిముఖ వర్గం" నాయకుడు అహమ్మద్ రజాపై సూరిపై ప్రత్యర్థివర్గం వారు కాల్పులు జరిపగా అయన గాయపడారు.

సీతాఫలమండిలో రక్షణనిధికి విరాళాల సేకరణ కు కమిటీ

సికిందరాబాద్, జనవరి 18

జాతీయ రక్షణనిధికి విరాళాలు సేకరించడానికి సీతాఫలమండి. సీతాఫలమండికి చెందిన ఈ కింది వ్యక్తులతో ఒకకమిటీని ఏర్పాటు చేసారు

డాక్టర్ కె రాజేశ్వరరావు (చైర్మన్) ఎం. జహీర్ (అధ్యక్షులు) ఎం. కామేశ్వరరావు ఎ. వి. సుబ్బారావు (ఉపాధ్యక్షులు) ఆర్. కృష్ణమూర్తి (కార్యదర్శి) ఎస్. రమేశ్ (సహాయ కార్యదర్శి) ఎం. దినకర్‌రావు కోశాధికారి) కె. వి. నరసింగం, వి. హరి, డి. రాము, డి. యాదగిరి, కిల్లా ప్రసాద్ వి. బాలరెడ్డి, ఎస్. శంకర్, కె. సర్వంగంగారావు, వి. శంకర్ పాండు, ఎ. యాగానంద, తమ్మయ్య వి ఎస్ బాలరాజు, సి. వి. కన్నారావు, ఎం. కమలాకర్ వి. వెంకటస్వామి (సభ్యులు)

కమిటీ సభ్యులతోకలసి వార్డు కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి శ్రీ ఆర్. శేషారావు రక్షణనిధి కి 501 రూపాయలు సేకరించారు

రక్షణ నిధికి నాగార్ కర్నూల్‌లో 10 వేలు సేకరణ

(ఆంధ్రభూమి విలేకరి)

నాగర్‌కర్నూల్, జనవరి 18

జాతీయ రక్షణనిధికి విరాళాలు సేకరించవలసిన అవసరాన్ని వివరించడానికి గ్రామ అధికారుల ప్రత్యేక సమావేశములను జిల్లా రెవిన్యూ డివిజనల్ అధికారి శ్రీ కె. ముదిరిరి నిర్వహించారు.

ఇంతవరకు రక్షణనిధికి 10వేల రూపాయల విరాళములు అప్పాంతంలో సేకరించారు. ఈనెల 25వ తేదీలోగా నాగర్‌కర్నూల్ తాలూకాలో సేకరించవలసిన లక్ష్యాన్ని పూర్తిచేయడానికై తహసీల్దార్ శ్రీ ఎ.వి.ఎస్. వారి ఇతర అధికారులుకృషి చేస్తున్నారు.

నానాజీ దేశ్‌ముఖ్ పర్యటన కార్యక్రమం

హైదరాబాద్ జనవరి 18

జనతా పార్టీ వ్యవస్థాపక కార్యదర్శి, శ్రీ నానాజీ దేశ్‌ముఖ్ దేవరకొండకు వస్తారు అయన మహబూబ్‌నగర్, వరంగల్ జిల్లాలలో పర్యటిస్తున్నారు. 21వ తేదీ ఉదయం 8 గంటలకు నగరంలో జనతా సమావేశ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతారు అదేరోజు ఢిల్లీకి తిరిగి వెడతారు.

అమ్మకం

రెండు ఇండ్లు విక్రయానికి సిద్ధంగా వున్నవి, ఒకటి రు: 75,000/- నెలకు కిరాయి రు: 250/ వచ్చును. రెండవదిరు: 65,000/- నెలకు కిరాయి 250/-లు వచ్చును కావలసినవారు దిగువ అడ్రసుకు వచ్చి వాటి సంప్రదించగలరు.

బి. పాపయ్య
1-8-460/9.
బాలాజీ దేవాలయం ఎదుట
చిక్కడపల్లి-హైదరాబాద్
(ఆర్ 6081)

150 సంవత్సరాలనుండి సంప్రదించండి
డాక్టర్ మాల్టిక్ ఆర్ ఎమ్.బి.

బలము, శక్తి, అన్నివిధములైన బలహీనతలకు నమ్మకంగాను ప్రత్యేకంగాను నయంచేయగల విధానములు. ప్రదేశవృత్తి 150 సంవత్సరాల నుండి వీరి వంశపారంపర్యమని మరువకండి.

సంప్రదించు వేళలు :
ఉ: 9-00 నుండి 1-00 గంటలు
సా: 5-00 నుండి 8-00 గంటలు

మోడరన్ డిస్పెన్సరీ
మీ దగ్గర అంతస్తు, వెంకటేశ్వరకాలనీ పక్కన
నారాయణగూడ హైదరాబాద్-29
ఫోన్: 86401

(B.A.P.)

పండిట్ రవిశంకర్
సితార్ కచేరి
తబలా ఉస్తాద్ అల్లారఖా
1-2-1972 రాత్రి 8-30 కు
నరమండల్ సమర్పించు యీ కార్యక్రమం
హెల్త్‌లీగ్ గ్రౌండ్స్
బడీబావిడి సుల్తాన్‌బజార్‌లో జరుపబడును.
సభ్యులకు ఉచిత ప్రవేశం
ఇతరులకు రు: 5/ & 3/-.
టికెట్లు లభించే ప్రదేశాలు:
యునైటెడ్ సేల్స్ అండ్ సర్వీస్ (హైదరాబాద్) కంపెనీ, లాంబెటా షోరూమ్ పబ్లిక్ గార్డెన్ రోడ్, వి. వాడ్యయ్య అండ్ సన్స్ కాచిగూడ, ఫ్యాన్సీ ఎలక్ట్రిక్ డ్రైక్లీనర్, కోఠి బి ఆర్ అప్పయ్య మార్కెటింగ్ ఏజెన్సీ సికింద్రాబాద్, తాజ్ మహల్ హోటల్స్ లిమిటెడ్ నారాయణగూడ సికింద్రాబాద్, తాజ్ హోటల్ సైఫాబాద్ అండ్ సికింద్రాబాద్ అమూల్ స్టోర్స్ ఎమ్.జి.రోడ్ సికింద్రాబాద్, కర్నాటక్ మ్యూజిక్ హౌస్ ఆర్. పి. రోడ్, సికింద్రాబాద్, మహాలక్ష్మి పెట్రోలియం పు జవహర్‌లాల్‌నెహ్రూరోడ్ రైతుల సెంటర్ అబిడ్స్‌రోడ్.

SIMCOM-SM-1

కిర్లోస్కర్ టైప్ కెఎస్ మోనోబ్లాక్ పంపులు

ఒకే షాఫ్టు మీద ఉన్న మొత్తం యూనిట్



కనీసపు అరుగుతో పనిచేస్తూ, ఏళ్ల తరబడి, ఏ విధమైన ఇబ్బందులు లేకుండా, మిక్కిలి సామర్థ్యంతో మీకు సేవ చేస్తుంది.

ఎక్కువ వివరాలు కావాలంటే, వీరికి వ్రాయండి:
కిర్లోస్కర్ బ్రదర్స్ లిమిటెడ్
దేవాస్—(మ. ప్ర.)
రిజిస్టర్డ్ ఆఫీసు: ఉద్యోగ్ భవన్, శిలన్ రోడ్, పూనా-2.

నేడే చూడండి
అమృతా పిక్చర్స్‌వారి
చెల్లెలి కాపురం

జగత్-నయిదాబాద్
నేడు 3 ఆటలు
2-30, 6-00, 9-30
బాలాజీచిత్రమందిర్
గోల్కొండ చౌరస్తా
త్రిపోమ్స్

నేడే చూడండి

హీరనాథ్, జమున, గుమ్మడి, ఎస్. వరలక్ష్మి, గీతాంజలి, రాజశ్రీ సంధ్యారాణి, రాజబాబు.
ప్రభాత్ రీగల్ మినర్వా
హైదరాబాద్ భైరతాబాద్ సికింద్రాబాద్
ఆటలు: 2-30, 6-00 9-30
మరియు నవీన్ కృష్ణ
వరంగల్ మహబూబ్‌నగర్
ముందుగా మీ సీట్లు రిజర్వు చేసుకోండి
శ్రీ పద్మా పిక్చర్ రిలీజ్

28 వ సంయుక్తవారం

సత్య-అల్వాల్
ఆటలు: 2-30 6-00 9-30
సిటీ రోజ్ విక్టరీ
రాయదుర్గ్ కరీంనగర్ సిద్దిపేట
వెంకటేశ్వరపిక్చర్ హౌస్-నంగా రెడ్డి

సుధ-గాలిబండ
నేడు, రేపు
ఉదయం 11.00 గంటలకు
భూ కైలాస్
ఎన్. టి. రామారావు, ఏ. నాగేశ్వరరావు
బి. సరోజాదేవి జమున, ఎస్. వి. రంగారావు

లత(ఎయిర్‌కూల్డ్)
(కాచిగూడ)
నేడు, రేపు
ఉదయం 11-30 గం.
అవేకళ్లు
(ఈస్ట్‌మన్ కలర్)
తా: కృష్ణ కాంచన పద్మనాభం
గీతాంజలి గుమ్మడి రాజనాల, నాగభూషణం
రేట్లు: రూ 1-80, 1-30, 0-80, 0-50

బాలాజీ-మచిలీపట్నం
నేడు, రేపు
ఉదయం 11.00 గంటకు
సతీసులోచన
తా: ఎన్. టి. రామారావు, అంజలి
కాంతారావు ఎస్. వి. రంగారావు, రేలంగి

సుదర్శన్-ఎయిర్‌కూల్డ్
హైదరాబాద్
నేడు, రేపు
ఉదయం 11-30 గంటకు
దొంగరాముడు
(కొత్తప్రింటు)
తా: ఎ. నాగేశ్వరరావు సావిత్రి, జమున
ఆర్. నాగేశ్వరరావు, రేలంగి.
శ్రీరామ్ వత్యేక తరగతి 60 పైసలు
తదుపరి: మాయని మమత

నేడే చూడండి
లలితాకళాజ్యోతి ఫిల్మ్స్
లవకుశ
(కలర్)
తా: ఎన్. టి. రామారావు, అంజలి,
కాంతారావు శోభన్‌బాబు, నాగయ్య,
రేలంగి, గిరిజ, వగైరా
సాగర్-హైదరాబాద్
రోజు 3 ఆటలు: 2-00, 6-00, 9-45 గం.
21-1-72 నుండి అప్సర-లాల్‌దర్వాజ

నేడే చూడండి

అప్సర-లాల్‌దర్వాజ
రోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9-30
21-1-72 నుండి సాగర్-హైదరాబాద్

నేడే చూడండి నేడే చూడండి



సీతఅనసూయ
తారద, జమున, శోభన్‌బాబు, జ్యోతిలక్ష్మి
ఆటలు: 2-30, 6-00, 9-30
విజయలక్ష్మి నోబుల్
అమీర్‌పేట మలేవల్ల హైదరాబాద్

ప్రత్యేక రాష్ట్రంకోసం విధానసభద్వారా రాజ్యాంగబద్ధ పోరాటం

ప్రజాసమితి ఎన్నికల విధానంపై సత్యనారాయణరెడ్డి వివరణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)
సికింద్రాబాద్, జనవరి 18

వచ్చే ఎన్నికలలో తెలంగాణా ప్రజాసమితి అభ్యర్థులను మాత్రమే ఎన్నుకొని రాష్ట్ర విధానసభకు పంపడం ద్వారా ప్రత్యేక తెలంగాణా రాష్ట్ర సాధనకోసం జరుపుతున్న పోరాటానికి తోడు విధాన సభలో రాజ్యాంగబద్ధమైన పోరాటాన్ని సాగించడానికి దోహదం చేయాలని ప్రజాసమితి అధ్యక్షులు శ్రీ బి. సత్యనారాయణరెడ్డి మొన్న ఇక్కడ జరిగిన పదకుమారు 5 వేల మంది హాజరైన సదస్సులో వివరించినా తెలంగాణా ప్రజానీకానికి విజ్ఞప్తి చేసారు. శ్రీమతి ఈశ్వరీబాయి మాట్లాడుతూ తెలంగాణా ప్రాంతీయ నమాన్ని స్థాపించుకొంటే రాష్ట్రం పరిపుష్టమవుతుందన్నారు. ప్రజాసమితి ఉపాధ్యక్షులు శ్రీ జి. వి. సత్యనారాయణ తెలంగాణా ఉద్యమ ద్రోహులను తగిన గుణపాఠం చెప్పాలన్నారు. శ్రీ సంతవూరి రఘువీరరావు మాట్లాడుతూ తెలంగాణా ఉద్యమాన్ని నిర్విఘ్నం చేయడానికి అధికార కక్ష తత్వాన్ని రెచ్చగొడుతున్నదనీ తెలంగాణా ప్రజలు సమైక్యంగా పాలకవర్గం కుట్రను ప్రతిఘటించి ప్రత్యేక రాష్ట్రం సాధించుకోవాలన్నారు.

కార్యవర్గ సభ్యులు శ్రీ జి. ఎం. అంజయ్య పోరాటంద్వారానే రాష్ట్రం సాధించుకోగలమని శక్తి ప్రదర్శనకు సిద్ధ కావాలనీ అన్నారు.

శ్రీ విద్యాధరం, శ్రీ బి. ఎస్. వెంకటస్వామి విద్యార్థి నాయకులు శ్రీయుతులు గౌరీశంకర్ బి. ఎం. నరసింహ, విష్ణువర్ధన్ రెడ్డి, సుబ్రహ్మణ్యం ప్రభృతులు విద్యార్థులు ప్రజాసమితికి అండగా నిలవాలన్నారు.

అక్కాపూర్ గ్రామ సర్పంచ్‌గా భూపతిరావు ఎన్నిక

దోమకొండ, జనవరి 19

నిజామాబాద్‌జిల్లా దోమకొండ పంచాయతీ సమితికి చెందిన అక్కాపూర్ గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా శ్రీ భూపతిరావును ఇటీవల ఎన్నుకున్నారు.

అంతకుముందు గ్రామ సర్పంచ్‌గా ఉన్న శ్రీ ఎమ్. ఎల్లారెడ్డిపై అవిశ్వాస తీర్మానం ఆమోదించడంవల్ల తిరిగి ఎన్నికలు నిర్వహించారు.

వచ్చేయేడాది నుండి బియ్యం దిగుమతి పూర్తిగా నిలిపివేత

గోధుమ ఎగుమతి కూడా చేయగలమని కేంద్ర మంత్రి ప్రకటన

దుర్గాపూర్, జనవరి 18 (యు ఎన్ ఐ)

మనం ఇక గోధుమ ఎగుమతి చేయగలమనీ వచ్చే సంవత్సరం నుండీ బియ్యం దిగుమతి నిలిపివేయాలని సంకల్పించామనీ కేంద్ర వ్యవసాయ మంత్రి ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ నిన్న ఇక్కడ చెప్పారు.

స్వయం సమృద్ధి సాధనకు ఉరుగుతున్న కృషి ప్రశంసనీయంగా, ఉన్నది. వరి, వేరుశనగ ఉత్పత్తికి మాదా తీవ్రతర కార్యక్రమాన్ని చేపట్టి సంపూర్ణంగా స్వయం సమృద్ధి సాధించగలిగేట్టు చూడాలని ఆయన కోరారు.

అమెరికా సహాయాన్ని గురించి ప్రస్తావిస్తూ ఆ సహాయం కేవలం అదికవడ్డీపై ఇచ్చిన రుణమేననీ, దానివల్ల మనదేశానికి ప్రయోజనమేమీ దేహారలేదనీ ఆయన అన్నారు.

బంగ్లాదేశ్‌లో బీహారీ ముస్లిమ్‌లను పంపివేసారనే ఆరోపణను ఆయన ఖండించారు కొంతమంది బీహారీ ముస్లిమ్‌లను పంపివేసి పాకిస్తానీయులే తప్ప భారత సైనికులు కారని ఆయన అన్నారు.

వచ్చేనెల 2వ వారంలో న్యాయవాదుల సమ్మేళనం

హైదరాబాద్, జనవరి 18

రాష్ట్ర న్యాయవాదుల సమ్మేళనం వచ్చే నెల 12, 13 తేదీలలో ఉస్మానియా హైకోర్టు ఆవరణలో జరుగుతుంది.

'శాసనము-సామాన్యుడు', 'న్యాయవాద వృత్తి-దాని సమస్యలు' అనే అంశాలపై చర్చాగోష్ఠి జరుగుతుంది.

ప్రథమ పర్యాయంగా జరిగే ఈ రాష్ట్ర సమ్మేళనానికి భారత అటార్నీ జనరల్ శ్రీ నిరేన్ డే ప్రారంభోత్సవం చేస్తారు కేంద్ర న్యాయశాఖ మంత్రి శ్రీ హెచ్ ఆర్ గోఖలే అధ్యక్షత వహిస్తారు. కేంద్ర మంత్రులు శ్రీయుతులు మోహన్ కుమారమంగళం, కే. వి. రఘునాథరెడ్డి, మైసూరు మాజీ అడ్వొకేట్ జనరల్ శ్రీ జి. ఆర్. యతిరాజులు నాయుడు తదితరులు ప్రసంగిస్తారు.

ఈ సందర్భంగా న్యాయశాస్త్ర గ్రంథాల ప్రదర్శనను కూడా ఏర్పాటు చేస్తున్నారు.

బంగ్లాదేశ్‌ను ఇండోనీషియా గుర్తించే అవకాశం

పాక్ రాయబారికి ఆదమ్ మాలిక్ స్పష్టీకరణ

ఉకారా, జనవరి 18 (ఎ ఎఫ్ పి)

బంగ్లాదేశ్‌ను ఇండోనీషియా గుర్తించే అవకాశంఉన్నట్లు పాక్ రాయబారి అబ్దుల్ మజీద్‌కు తెలిపినట్టు విదేశాంగమంత్రి ఆదమ్‌మాలిక్ నేడిక్కడ వెల్లడి చేశారు.

పాక్ రాయబారితో సమావేశానంతరం ఆయన ఈ వివరణ చేశారు.

భారతదేశానికి రుణసహాయంపై జపాన్ మంత్రివర్గం చర్చ

టోకియో, జనవరి 18 (పి టి ఐ)

భారతదేశానికి రుణసహాయం పునరుద్ధరణ విషయంలో జపాన్ మంత్రివర్గం నేడు చర్చించింది.

ఈ విషయంపై ఆర్థిక, విదేశాంగ, అంతర్జాతీయ వాణిజ్య విషయాల శాఖలను అభిప్రాయాల సమన్వయపరచవలసిన విదేశాంగశాఖ మంత్రి టోకియో పాకుడా సూచించినట్టు తెలుస్తున్నది.

సమితి పరిశీలకుల ప్రవేశ పెట్టడానికి పాకిస్తాన్ కొత్త ఎత్తు

రావల్పిండి, జనవరి 18 (ఏ ఎన్. ఐ)

యుద్ధ విరమణను ఇండియా ఉల్లంఘించినట్లు తమ ఆరోపణలను ఐక్యరాజ్య సమితి భద్రతామండలి చర్చించాలని కోరుతున్నట్టు పాక్ విదేశాంగశాఖ అధికార ప్రతినిధి నేడు ప్రకటించారు.

యుద్ధ విరమణ సవ్యంగా అమలు జరిగేట్టు చూడడానికై పరిశీలకులను నియమించే విషయం భద్రతామండలికి పరిశీలనార్హం కాగలదని ఆయన అన్నారు.

"యుద్ధవిరమణను ఇండియా ఉల్లంఘించని రోజంటూ లేదని" ఆయన ఆరోపించారు.

ఎన్నికలలో పోటీ చేయడానికి రాజస్థాన్ ముఖ్యమంత్రి నిరాకరణ

జైపూర్, జనవరి 18 (యుఎన్ఐ)

విధానసభకు జరుగనున్న ఎన్నికలలో పోటీచేయడానికి రాజస్థాన్ ముఖ్యమంత్రి నిరాకరించినట్టు తెలుస్తున్నది.

అభ్యర్థుల ఎంపికలో ఏ.ఐ.సి.సి. నియమాలను ప్రదేశ్ ఎన్నికల సంఘం ఉల్లంఘించినందుకు నిరసనగా తాను నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తున్నది.

శ్రీ బర్కతుల్లాఖాన్ విజ్ఞప్తి సమర్థించి ప్రదేశ్ ఎన్నికల సంఘం ఆయన పేరును అభ్యర్థుల జాబితా నుండి తొలగించింది.

టి. వి. శర్మపై కోర్టు ధిక్కరణ నేరం కొట్టివేత

(ఆంధ్రభూమి ప్రత్యేక ప్రతినిధి)
హైదరాబాద్, జనవరి 18

కోర్టు ధిక్కరణనేరం-ఆరోపణా అభియోగం శ్రీటి వి శర్మపై కోర్టులో చెల్లిన దరఖాస్తును సరియైన ఆధారాలు దొరకలేదన్న కారణాన ప్రధాన న్యాయమూర్తి శ్రీ కె. వి. ఎల్. నరసింహం, జస్టిస్ శ్రీ ఎ. సాంబశివరావు తోసివుచ్చారు.

ప్రధానిని విమర్శించిన మార్క్సిస్టుల సభలో గలభా

గయా, జనవరి 18 పిటిఐ

మొన్న ఇక్కడ జరిగిన ఒక సభలో పనాని శ్రీమతి ఇందిరాగాంధీని ఆమె ప్రభుత్వాన్ని పక్షాలు విమర్శించిన దుష్ప్రజలు గోలచేసి సభను నిలివేసారు.

మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యాన జరిగిన ఈ సభలో మార్క్సిస్టు సభ్యులు శ్రీ తకీరహీమ్, గజేశ్ కుంకర్ విద్యార్థి వక్తగా నిస్తూ శ్రీమతిఇందిరాగాంధీని విమర్శించినపుడు సభికులు పక్షాలవారింపజాలు అయితేవారు వినిపించుకోకుండా విమర్శలు చేయడంతో అవాంఛనీయ కలిగించే విధంగా ప్రవర్తించారనీ సభికులు హెచ్చరించారు అతరువాత గోలచేసారు సభకు అంతరాయం కలిగించారు తరువాత వ్యవహారం రాళ్ళు విసురుకోవడందాకా వెళ్ళినప్పటికీ ముగియక తప్పలేదు.

ఆకస్మికంగా పాకిస్తాన్ దూకుడాన్ని చేపట్టగా తిరిగి ఇది చేయనందుకు, బంగ్లాదేశ్ నుండి పశ్చిమరంగం నుండి మన సేనలనుఇంకా ఉపసంహరించనందుకు వారు ప్రధానిని ప్రభుత్వాన్ని విమర్శించారు.

తరువాత పోలీసులు జోక్యంచేసుకొని పరిస్థితులు అదుపుచేయాలిసి వచ్చింది.

కొద్దిరోజులు మాత్రమే
తప్పక చూడండి
ఆకర్షణీయమైన ప్రదర్శనం!

నేషనల్ సర్కస్
రోజు 3 ఆటలు 3-00, 6-00, 9-00
గోషామహల్ స్టేడియం
హైదరాబాద్-ఫోన్: 46000
ప్రతిరోజు (ఆదివారం మినహా)
మధ్యాహ్నం 3-00 గంటల ఆటకు గుర్తింపు కార్డులవైన టోనవయిడ్ విద్యార్థులందరకు ప్రత్యేక తగ్గింపు గలదు.
(సర్కస్ సికింద్రాబాద్ కాదు)

అప్సర-లాల్‌దర్వాజ
నేడు, రేపు
ఉదయం 11-30 గంటలకు
శ్రీకృష్ణతులాభారం
తా: ఎన్. టి. రామారావు జమున, జగ్గయ్య
అంజలి, కృష్ణకుమారి కాంతారావు
పద్మనాభం

Prabhat
నేడు, రేపు
రోజూ ఉదయం 11-30 ఆట
వింతకాపురం
కృష్ణ కాంచన, నాగభూషణం, పద్మనాభం
సూర్యకాంతం ఆలు రామలింగయ్య

నేడే చూడండి నేడే చూడండి



చలనచిత్రంచు త్రిరమణచిత్రవారి
ఋష్యశృంగ
ఝల్లెమ్మ ఝల్లాడు
వ్యవస్థాపకులు నాగాంజనేయులు
త్రిఫిల్మ్స్
వెంకటేశ్వర-హైదరాబాద్ అలంకార్-సికింద్రాబాద్
రోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30.
మరియు లక్ష్మి-వరంగల్ ప్రభాత్-ఖమ్మం అశోక్-నిజామాబాద్

నేడే చూడండి నేడే చూడండి

ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్
భార్యాబిడ్డలు
ఈస్ట్‌మన్‌కలర్
నిర్మాత-ఎ.వి.సుబ్బారావు
దర్శకత్వం-తాతినేనిరామారావు
నవయుగ
బసంత్-కాచిగూడ శ్యామ్-హైదరాబాద్ అంజలి-సికింద్రాబాద్
20 తేదీ వరకు రోజూ 4 ఆటలు:
మా 11.00, 2-30, 6-00, 9-30
రోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9-3
అడ్వాన్స్ బుకింగు:— బసంత్‌లో ఉ: 11-00 నుండి 1-00 గంట సా: 4-00 నుండి 7-00 గంటలు.
ఇతర థియేటర్లలో: ఆటల వేళ్లు
దుర్గ వరంగల్ అలంకార్ వరంగల్ సుందర్ ఖమ్మం నటరాజ్ మహబూబ్‌నగర్ రమేశ్ నిజామాబాద్

పచ్చీసు

ఆకాశవాణి — గురువారం 20-1-1972

హైదరాబాద్-ఎ
405.4 M (740 kHz)

ప్రసారము 1

ఉ: 6-00 వందేమాతరం 6-02 ఆంగ్లములో వార్తలు 6-04 మంగళధ్వని 6-10 భక్తిరంజని 6-40 సూక్తి ముక్తావళి 6-45 కమలారామారావు 7-02 ఆంగ్లములో వార్తలు 7-04 కార్యక్రమ వివరణ 7-05 తెలుగులో వార్తలు 7-15 సంగీత శిక్షణ 7-30 సంస్కృత పాఠం 7-45 లలిత సంగీతం 8-00 హిందీలో వార్తలు 8-10 ఆంగ్లములో వార్తలు 8-20 షేక్ ఉస్మాన్ పాటలు సాహెబ్: వాద్యస్వరం 9-00 ప్రసార సమాప్తి

ప్రసారము 2

మ: 11-45 ఉన్నత పాథమిక పాఠశాలలకు (విజయవాడనుండి రిలే) 12-05 చిత్రసీమ 12-20 హిందీ పాఠము 12-30 తెలుగులో వార్తలు 12-40 కార్మికుల కార్యక్రమము 1-10 ఐ చెల్లాయి పీజ 1-30 కమలారామారావు 1-59 వాతావరణ సూచన, 2-00 ఆంగ్లములో వార్తలు 2-10 చిత్రసీమ 2-30 ప్రసార సమాప్తి.

ప్రసారము 3

సా: 5-30 అంతోనీ మాత్యూస్: వయొలిన్ 5-55 ప్రసారం విశేషాలు 6-00 ఆంగ్లములో వార్తలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 ఉర్దూలో వార్తలు 6-25 వ్యవసాయదారులకు 6-30 బాల విహార్ 7-00 అనగ అనగ కథానిక 7-05 తెలుగులో వార్తలు 7-15 ఉర్దూ వాణి 7-30 మీదుకోసిన పాటలు 8-00 అనలు గుట్టాలెలే: ప్రసంగం 8-15 లలితసంగీతం 8-45 జానపద గేయాలు 8-45 హిందీలో వార్తలు 9-00 ఆంగ్లములో వార్తలు 9-30 రసమంజరి 10-00 ఐ. చెల్లాయి: పీజ 10-30 జనగణమన. ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి
217.4 M (1380 kHz)

ప్రసారము 1

ఉ: 6-30 వందేమాతరం 6-40 ఈశ్వరఅల్లా తేరేనామ్ 7-00 హిందీలో వార్తలు 7-02 నిరామ సంగీతం యువవాణి 7-05 విద్యార్థులకు (ఉర్దూ) 7-30 వేదకార్యక్రమం 7-35 సుగుణ సంగీత 7-50 ప్రసంగం (ఉర్దూ) 8-00 పాశ్చాత్య సంగీతం 8-20 సిల్మగానే 8-50 ఉర్దూలో వార్తలు 9-00 ఎమ్. బీమసేన్ 9-30 ప్రసార సమాప్తి.

ప్రసారము 2

మ: 2-00 అంతోనీమాత్యూస్: వయొలిన్ 2-10 హిందీలో వార్తలు 2-20 సిల్మగానే 2-30 ఉన్నతర ప్రాథమిక పాఠశాలకు (ఉర్దూ) 2-50 సుగుణ సంగీత 3-00 హిందీలో వార్తలు 3-02 ప్రసార సమాప్తి.

ప్రసారము 3

యువవాణి: సా: 5-30 కర్ణాటక సంగీతం 5-45 చిత్రసీమ 6-05 హిందీలో వార్తలు 6-10 వివిధ కార్యక్రమము 6-40 సిల్మగానే 7-00 హిందీలో వార్తలు 7-02 వేద కార్యక్రమము 7-05 హిందూస్తానీ సంగీతం 7-20 భారత దర్శిని 7-50 ఈ వారం విశేషాలు: 8-00 హిందీలో వార్తలు 8-02 నిరామ సంగీతం 8-05 ఆంధ్రమహిళ నవ దాక్యుమెంటరీరూపకం (హిందీ) 8-15 రేడియో వార్తా ప్రసారం 8-25 అంతోనీ మాత్యూస్: వయొలిన్ 8-45 హిందీలో వార్తలు 9-00 సిల్మగానే 9-15 ఉర్దూలో వార్తలు 9-30 నైరంగ్: (ఉర్దూలో కార్యక్రమం) 10-30 జనగణమన ప్రసార సమాప్తి.

అదీస్ అబాబాలో 28 నుండి భద్రతా మండలి సమావేశం

ఐక్యరాజ్యసమితి, జనవరి 18 (ఎపి)

అదీస్ అబాబాలో జరగనున్న భద్రతా మండలి ప్రత్యేక సమావేశాలకు ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి వాల్‌హీమ్ హాజరుకాగలరని సమితి ప్రతినిధి ఒకరు నిన్న ఇక్కడి విలేకరులకు తెలిపారు.

ఈనెల 28వ తేదీన పారంభమయే ఆ సమావేశాలు పదిరోజులపాటు జరుగుతాయి.

పాశ్చాత్య వాద్యాలతో భారతీయ సంగీతం

పండిత రవిశంకర్ రికార్డు విడుదల

బొంబాయి, జనవరి 18.

రవిశంకర్ సితార్ వాద్యానికి సంబంధించిన గ్రామఫోను రికార్డు విడుదల సందర్భంగా గ్రామఫోను కంపెనీ ఆఫ్ ఇండియా వారు స్థానిక తాజ్‌మహల్ హోటల్‌లో వత్తేక విలేకరుల సమావేశం ఏర్పాటు చేసారు.

ఈ రికార్డులో రవిశంకర్ పాశ్చాత్య వాద్యాలను ఉపయోగించి భారతీయ సంగీతాన్ని వినిపించటం విశేషం.

తన రికార్డు విడుదల సందర్భంగా హాజరయిన పత్రికల వారికి కృతజ్ఞతలు తెలుపుతూ ఇదొక ప్రయోగమనీ, దీనిలోని సంగీతం మౌలికంగా భారతీయ సంగీతమని పండిత రవిశంకర్ అన్నారు.

నగరంలో నేడు

సాయంత్రం 6 గంటలకు ఆంధ్ర వచన సాహిత్య అకాడమీ హాలులో శ్రీ లింగం మాలకొండయ్య రచించిన "జీవిత వలయాలు" కావ్యావిష్కరణసభ జరుగుతుంది. శ్రీ దేవులపల్లి రామానుజరావు అధ్యక్షత వహిస్తారు.

రాష్ట్ర సీటిపారుదలశాఖ మంత్రి శ్రీ జీలం సిద్దారెడ్డి కావ్యమును ఆవిష్కరిస్తారు. డాక్టర్ దివాకర్ల వెంకటావధాని, డాక్టర్ సి. నారాయణరెడ్డి కావ్యపరిశీలన జరుపుతారు.

* * *

7వ అఖిల భారత సంగీత, నృత్యపోటీల సందర్భంగా సాయంత్రం 6-30 గంటలకు హైదరాబాదు పి. సి. సి. హాలులో మూడు రోజుల నృత్య పోటీ జరుగుతుంది.

Printed by K. R. Pattabhiram B.A for the Proprietor of The Deccan Chronicle Press, 36, Sarojini Devi Road, Secunderabad. Managing Editor & Publisher K. R. Nandgopal L.M.E.E, Editor Gora Sastry